Bhavani Publication Trust

https://prajatheerpudaily.com

ప్రజాతీర్పు

The people's Vcrdict

తెలుగు జాతీయ దినపత్రిక

ప్రజా TV PRAJA TELEVISION The People's Favour

రిపోర్టర్లు కావలెను

అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన

ప్రజా టెలివిజన్

యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622

మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541

ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 322 | హైదరాబాద్ | గురువారం 08 అక్టోబరు 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOR



చేసి చూపిద్దాం

- 2047 నాటికి 'వికసిత్ భారత్' స్వప్నం సాకారం
- అగ్రశ్రేణి 3 ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా భారత్
- దూరదృష్టితో కూడిన విధానాలు, అవిశ్రాంత కృషితో ఈ లక్ష్యాలను సాధిస్తాం
- 'వికసిత్ భారత్ సంకల్ప్ సభ'లో ప్రధాని మోదీ
- ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా మోదీ పాలనకు 25 ఏళ్లు పూర్తి

న్యూఢిల్లీ, అక్టోబరు 07 (ప్రజాతీర్పు)

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజా ప్రస్థానం 25 ఏళ్ల మైలురాయిని అధిగమించింది. 2001 అక్టోబర్ 7న తొలిసారిగా గుజరాత్ ముఖ్యమంత్రిగా, తర్వాత ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మోదీ పాలనకు పాతికేళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా మనం అనుకున్నది

-2వ పేజీలో



విమాన ఇంజిన్ల రంగంలో

భారత్ ఆత్మ నిర్భరత

- సైన్యానికి 2000వ ఇంజిన్‌ను అందజేసిన హెచ్ఏఎల్
- కీలక పాత్ర పోషించిన మిధానిని అభినందించిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

హైదరాబాద్, న్యూఢిల్లీ, అక్టోబరు 07 (ప్రజాతీర్పు)

ఏరోస్పేస్ రంగంలో మనదేశం స్వయం సమృద్ధి సాధించడంలో హైదరాబాద్‌లోని మిధాని(మిశ్ర ధాతు నిగమ్ లిమిటెడ్) కీలకపాత్ర పోషిస్తోంది. హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్(హెచ్ఏఎల్)తో కలిసి విమాన ఇంజిన్ల తయారీకి కావాల్సిన 264 సంక్లిష్ట అధునాతన లోహాలను, సూపర్ అల్లాయ్(మిశ్రమ లోహాలు)లను దేశీయంగా అభివృద్ధి చేయడంలో ఈ సంస్థ విజయం సాధించింది. అత్యంత కఠినమైన ఉష్ణోగ్రతలను, ఒత్తిడిని తట్టుకుంటాయి. ఈ లోహాలతో తయారైన 2000వ విమాన ఇంజిన్‌ను మంగళవారం హెచ్ఏఎల్ సైన్యానికి అందించడం

-2వ పేజీలో



ట్రూ అప్ ఛార్జీల భారాన్ని తప్పించాలంటే కుంటిసాకులా?

హైదరాబాద్, న్యూఢిల్లీ, అక్టోబరు 07 (ప్రజాతీర్పు)

ట్రూ అప్ చార్జీల భారం తప్పించాలని కోరితే, ప్రభుత్వం కుంటి సాకులు చెప్పి తప్పించుకుంటోందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. ప్రభుత్వం సక్రమంగా కరెంట్ సరఫరా చేస్తే రైతులు ఎందుకు సబ్ స్టేషన్ల ముందు, రోడ్లపై ధర్నాలు చేస్తారని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో కరెంటు సంక్షోభానికి కాంగ్రెస్ ప్రభుత్వ పాలన నిర్లక్ష్యమే కారణమని ఆయన

-2వ పేజీలో

మరుపు ధర్నా..!





- రెండో రోజూ అనూహ్యంగా మొదలైన 'సీఈసీ రాజీనామా డిమాండ్' ఉద్యమం
- మధ్యాహ్న భోజనం కోసం గుమిగూడి హఠాత్తుగా జంతర్‌మంతర్ దిశగా కదిలిన విపక్ష ఎంపీలు
- పోలీసులతో వాగ్వాదం నడిరోడ్డుపై పడకుని ధర్నా కొనసాగించిన ప్రియాంకా గాంధీ
- ధర్నాను డ్రామాగా అభివర్ణించిన బీజేపీ
- జ్ఞానేశ్ రాజీనామా చేసేదాకా నిరసనలు కొనసాగుతాయన్న విపక్ష పార్టీలు

న్యూఢిల్లీ, అక్టోబరు 07 (ప్రజాతీర్పు)

కోట్ల ఓట్ల గల్లంతులో కీలకపాత్ర పోషించిన ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) తన పదవికి రాజీనామా చేసేదాకా ఉద్యమాగ్ని మరింత రగులుతుందని స్పష్టంచేసిన విపక్షాల 'ఇండియా' కూటమి పార్టీలు ఢిల్లీలో 24 గంటలు గడిచేలోపు మరోమారు మెరుపుధర్నా పట్టారు. మంగళవారం ఆద్యంతం ఉద్రిక్తంగా కొనసాగిన ఉద్యమంలో స్వయంగా పాల్గొని, నినదించి, అరెస్టయిన మిత్రపక్షాల ఎంపీలను అభినందిస్తూ కాంగ్రెస్ పార్టీ చీఫ్ ఖర్గే ఇచ్చిన మధ్యాహ్న విందు కాస్తా అనూహ్యంగా జంతర్‌మంతర్ ధర్నాస్థలికి ర్యాలీగా మారడం, మధ్యలోనే పోలీసులు అడ్డుకుని ఎంపీలను బస్సుల నుంచి దించేయడం, ఎంపీలు అక్కడే బైఠాయించి ధర్నాకు దిగడం, పోలీసులు, ఎంపీల మధ్య వాగ్వాదం, తోపులాట, బలవంతంగా అరెస్ట్‌లతో బుధవారం మధ్యాహ్నం నుంచి రాత్రిదాకా ఉద్యమం నాటకీయ పరిణామాల మధ్య కొనసాగింది. తమ ముఖ్యనేతల విడుదలతో విపక్షపార్టీల కార్యకర్తలు రాత్రిపూట శాంతించారు. అయినాసరే ఉద్యమం మరికొత్త పంథాలో

-2వ పేజీలో

ఓటు హక్కును హరించొద్దు

- ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి
- ఎస్ఐఆర్ పేరుతో అర్హుల ఓట్ల తొలగింపును ఆపాలి
- సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేసే వరకు పోరాటం

హైదరాబాద్/న్యూఢిల్లీ, అక్టోబర్ 7 : ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ఎస్ఐఆర్ పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించే ప్రక్రియను నిలిపివేయాలని ముఖ్య మంత్రి రేవంత్ డిమాండ్

-2వ పేజీలో



దేశంలో మరో సత్యాగ్రహ పోరాటం మొదలైంది



- రాహుల్, ప్రియాంక గాంధీల అరెస్ట్ బీజేపీ నిరంకుశ పాలనకు నిదర్శనం
- శాంతియుతంగా నిరసన తెలుపుతున్న కూటమి నేతలపై పోలీసుల దౌర్జన్యం హేయనీయం
- కేంద్రం తీరుపై రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆగ్రహం

(ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా)

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో పాటు ఇండియా కూటమి ఎంపీలు,కాంగ్రెస్ నాయకుల అరెస్ట్ లను రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. పోలీసులను అడ్డుపెట్టుకొని కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. రాజ్యాంగబద్ధ సంస్థల పరిరక్షణపై రాహుల్ గాంధీ పోరాటం ద్వారా దేశంలో మరో సత్యాగ్రహ పోరాటం మొదలైందన్నారు. అందుకే బీజేపీ భయపడి దేశ రాజధానిలో ఆంక్షలు విధించిందన్నారు. ఆంక్షలు బీజేపీ పిరికిపంద చర్యకు నిదర్శనమన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలపడం రాజ్యాంగబద్ధమైన హక్కు. కానీ బీజేపీ పోలీసు బలగాలను అడ్డుపెట్టుకొని ప్రజాస్వామ్యాన్ని నిర్బంధించాలని యత్నిస్తోందన్నారు. ఈసీ కార్యాలయం వైపు శాంతియుతంగా ర్యాలీగా వెళ్తున్న రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, పార్లమెంట్ సభ్యులు మరియు కాంగ్రెస్ శ్రేణుల పట్ల పోలీసులు ప్రవర్తించిన తీరు అత్యంత హేయమైనదన్నారు. ఎన్ని అణచివేత చర్యలకు పాల్పడినా, పోలీసు బలగాలతో నిర్బంధాలు విధించినా కాంగ్రెస్ పార్టీ ప్రజల తరపున, రాజ్యాంగం, రాజ్యాంగ బద్ధసంస్థల పరిరక్షణ కోసం పోరాటాన్ని ఆపేది లేదని మంత్రి స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి రాహుల్ గాంధీ నాయకత్వంలో జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేసే వరకు పోరాటం కొనసాగుతుందని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తేల్చి చెప్పారు.



బొగ్గు సరఫరా లేకుండా

ప్లాంటు ఎలా నిర్మిస్తారు?

- భారాస ప్రభుత్వ తప్పిదాలతో యాదాద్రి ప్లాంటు ఆలస్యం
- విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరించబోతు న్నామనే ప్రచారంలో వాస్తవం లేదు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్, న్యూఢిల్లీ, అక్టోబరు 07 (ప్రజాతీర్పు)

బొగ్గు సరఫరా లేకుండా యాదాద్రి థర్మల్ ప్లాంటు ఎలా నిర్మిస్తారని, గత భారాస ప్రభుత్వం చేసిన తప్పిదాలతోనే యాదాద్రి ప్లాంటు నిర్మాణం ఆలస్యమైందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వాటిని సరిచేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. యాదాద్రి థర్మల్

-2వ పేజీలో

దసరా టీజీఎస్ఆర్టీసీ సన్నద్ధం

ఏడువేల ప్రత్యేక బస్సులు

(ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా)

దసరా పండుగ నేపథ్యంలో సొంతూళ్లకు వెళ్లే వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీజీఎస్ఆర్టీసీ) పూర్తి స్థాయిలో సన్నద్ధమైంది. ఈ పండుగకు 7వేల ప్రత్యేక బస్సులను నడపాలని యాజమాన్యం నిర్ణయించింది. ఇందులో భాగంగా కరీంనగర్ జోన్ నుంచి మొత్తం 3533 బస్సులు నడుపుతోంది... రీజియన్ల వారిగా ఆదిలాబాద్ 431, నిజామాబాద్ 719, కరీంనగర్ 1175, వరంగల్ 530, ఖమ్మం 678, హైదరాబాద్ జోన్ నుంచి 2155 బస్సులు నడుపుతుండగా రీజియన్ల వారిగా మహబూబ్ నగర్ 645, మెదక్ 255 , నల్గొండ 815, రంగారెడ్డి 440. అలాగే గ్రేటర్ హైదరాబాద్ జోన్ నుంచి 1312 దసరా పండగ కు ప్రత్యేక సర్వీసు లను నడపాలని టీజీఎస్ ఆర్టీసీ నిర్ణయించింది. ప్రధానంగా ఈ నెల 9,10,16, 17 తేదీల్లో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఆయా రోజుల్లో రద్దీ మేరకు ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచేలా టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం ప్లాన్ చేసింది. అలాగే, ఈ నెల 25, 26 తేదీల్లో తిరుగు ప్రయాణ రద్దీకి సంబంధించి తగిన ఏర్పాట్లు చేసింది. హైదరాబాద్ లో రద్దీ ప్రాంతాలైన ఎంజీబీఎస్, జేబీఎస్,



ఉప్పల్ (నల్ల చెరువు) , ఆరాంఘర్, ఎల్బీనగర్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్బీ, బోయిన్పల్లి, గచ్చిబౌలి తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను సంస్థ నడుపుతోంది. ఆయా ప్రాంతాల్లో ప్రయాణికుల సౌకర్యార్థం పండల్స్, షామియానాలు, కుర్చీలు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, తాగునీట

-2వ పేజీలో

మెరుపు ధర్నా..!

(మొదటి పేజీ తరువాయి)

మరింత ఉధృతంగా కొనసాగనుందని ప్రధాన పార్టీలు ప్రకటించాయి. ఉద్యమంలో మమేకమైన మిత్రపక్షాల ఎంపీలందర్నీ భోజనానికి రావాల్సిందిగా బుధవారం మధ్యాహ్నం కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఆహ్వానించారు. దీంతో సెంట్రల్ ఢిల్లీ జన్‌పథ్ ప్రాంతంలోని సాగర్‌రత్న రెస్టారెంట్‌కు 200 మందికిపైగా ఎంపీలు వచ్చి అందరూ శాఖాహార భోజనం పూర్తిచేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మొదలు ప్రియాంక గాంధీ సహా ఆర్జేడీ, టీఎంసీ, సీపీఎం, సీపీఐ, ఇండియన్ ముస్లిం లీగ్ దాకా పలు విపక్ష పార్టీల ఎంపీలు రెస్టారెంట్‌కు వచ్చారు. భోజనం పూర్తికాగానే ఖర్గే మీడియాతో మాట్లాడారు. "ఇది భోజన భేటీకాదు ఉద్యమభేటీ. మేం ఇప్పుడు నేరుగా జంత్‌మంతర్‌కు వెళ్లి సీఈసీ జ్ఞానేశ్ రాజీనామా డిమాండ్‌తో ఉద్యమించనున్నాం" అని ప్రకటించారు. వెంటనే ఎంపీలంతా అప్పటికే సిద్ధంచేసిన బస్సుల్లోకి ఎక్కి నేరుగా జంతర్‌మంతర్‌కు బయల్దేరారు. మరోమారు విపక్ష ఎంపీలు నిర్వాచన్ సదన్‌కు ధర్నా కోసం రావొచ్చనే ముందస్తు అంచనాతో పోలీసులు సెంట్రల్ ఢిల్లీలో కీలక ప్రాంతాల్లో 163వ సెక్షన్ అమల్లోకి తెచ్చారు. కాంగ్రెస్ ఎంపీలు అమరీందర్ సింగ్ రాజా వారింగ్, దీపేందర్ హుడా, ఇమ్రాన్ ప్రతాప్‌గఢీ, ఇమ్రాన్ మసూద్, సేవాదళ్ చీఫ్ బీవీ శ్రీనివాస్‌లు బస్సులపైకెక్కి త్రివర్ణ పతాకం చేతబూని సీఈసీ, ప్రభుత్వ వ్యతిరేక నినాదాలుచేశారు. "జ్ఞానేశ్ ఆచూకీ ఎక్కడ? మోదీ ఒడిలో" అని వ్యంగ్య నినాదాలు సైతం చేశారు. నేతల బస్సులను కార్యకర్తల వాహనాలూ అనుసరించాయి. నేతల బస్సులు ఒక కిలోమీటర్ ప్రయాణించాక అశోక్ రోడ్డులోని షాంగ్రి–లా హోటల్ వద్ద పోలీసులు అడ్డగించి నేతలను బలవంతంగా కిందకు దించేశారు. దీంతో ఆగ్రహంతో నేతలంతా రోడ్డుపై బైఠాయించి ధర్నా ఆరంభించారు.

తీవ్ర వాగ్వాదం.. తోపులాట...

బైఠాయించిన నేతలకు మద్దతుదారులు, కార్యకర్తలు తోడవడంతో నడిరోడ్డు హఠాత్తుగా ధర్నాస్థలిగా మారిపోయింది. కార్యకర్తల నినాదాలతో ఆ ప్రాంతం మార్మోగింది. వెంటనే పోలీసులు నేతలను బలవంతంగా పక్కకు లాగేసేందుకు ప్రయత్నించారు. ఇంతలో ప్రియాంకా గాంధీ సహా పలువురు మహిళా ఎంపీలు నేలపై పడుకుని రాజ్యాంగ ప్రతిని చేతబూని అంతా కలిసి నినదించారు. వీళ్లను మహిళా పోలీసులు లాగేసేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో తన ఒళ్లంతా గోళ్లు గీసుకుపోయిన గాయాలయ్యాయని ప్రియాంక ఆరోపించారు. "పార్లమెంట్ సభ్యులతో ప్రవర్తించే తీరు ఇదేనా? ఎంపీలను తోసి కింద పడేస్తారా? మీ పోలీస్‌బలగాలు వెనక్కి వెళ్లేదాకా మేం ఇక్కడి నుంచి లేవబోం. ఎంపీలను ఈడ్చిపడేస్తారా? కొడతారా?" అని ప్రియాంక ఆగ్రహం వ్యక్తంచేశారు. పోలీసులు తవంతో వెటకారంగా తర్వాత ప్రియాంక ఆరోపించారు.

తీవ్రంగా ప్రతిఘటించిన రాహుల్ గాంధీ..

పక్కనే ఉన్న రాహుల్ గాంధీ, ఇతర ఎంపీలు సైతం పోలీసులతో వాగ్వాదానికి దిగారు. నేతలను బస్సుల్లోకి ఎక్కించి తీసుకెళ్లకుండా కార్యకర్తలు రెండు బస్సుల టైర్ల గాలి తీసేశారు. దీంతో పోలీసులు, నేతలకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. అయినాసరే పోలీసులు రాహుల్‌ను భుజాలపై పైకెత్తి బస్సులోకి నెట్టేశారు. తీవ్రంగా ప్రతిఘటించినా లాభంలేకుండా పోయింది. రాహుల్ ఉన్న వాహనం ముందుకెళ్లకుండా అమరీందర్, ఉదయ్‌భాను చిబ్ బస్సు పైకెక్కారు. ముంతాజ్ పటేల్ బస్సు బానెట్ ఎక్కారు. తర్వాత వీళ్లందర్నీ పక్కకు నెట్టేసి బస్సు వేగంగా బరాఖంబా రోడ్ పోలీస్‌స్టేషన్ వైపు దూసుకెళ్లింది. "దేశంలోనే అత్యంత తీవ్రమైన అంశంపై జరుగుతున్న పోరాటమిది. మా పోరును ఆపటం మోదీ, షా తరం కాదు. మోదీ, షా, ఆర్ఎస్ఎస్ చీఫ్ భాగవత్, జ్ఞానేశ్‌లను చట్టం ముందు నిలబెడతాం"అని బస్సులో రాహుల్ అన్నారు. ప్రియాంకను సైతం పోలీసులు వేరే వాహనంలోకి ఎక్కించి ఛాత్రాసాల్ స్టేడియంకు తరలించారు. వాహనం ఎక్కాక ప్రియాంక "దేశం రాజ్యాంగం ప్రకారమే నడవాలి. ఈ రాజ్యాంగ రక్షణ కోసం ప్రాణాలైనా ఇస్తాం" అని అన్నారు. టీఎంసీ ఎంపీ డిరెక్ ఓబ్రియాన్, ఆర్జేడీ ఎంపీ మనోజ్ ఝా తదితర ఎంపీలందర్నీ నిర్బంధించి వేర్వేరు పోలీస్‌స్టేషన్లకు తరలించారు. ఈ అనూహ్య ధర్నా దాదాపు మూడు గంటలపాటు కొనసాగింది. అరెస్టయిన రెండు గంటల తర్వాత తొలుత రాహుల్‌గ్యాదీని విడుదలచేయగా కొంత సమయానికి ఛాత్రాసాల్ స్టేడియం నుంచి ప్రియాంకను విడిచిపెట్టారు. పలు రాష్ట్రాల్లో వరసబెట్టి ఓడిపోయిన విపక్ష పార్టీలు చివరకు చేసేదేమీలేక ఎస్ఐఆర్ ప్రక్రియ మాటున ఎంతో కొంత మీడియాలో ప్రచారం పొందేందుకు ఇలా వీధినాటకాలు ఆరంభించాయని బీజేపీ విమర్శించింది. "మంగళవారమే వాళ్లతో నిబంధనమేరకే భేటీకి ఈసీ ముందుకొచ్చింది. కానీ తమ వారసత్వ రాజకీయాలను ఢిల్లీ వీధుల్లో చూపించేందుకు రాహుల్, ప్రియాంక ద్వయం ఎలక్షన్ కమిషనర్లతో సమావేశాలకు ముందుకు రాలేదు. రాజ్యాంగ హక్కుల కంటే వీళ్లకు రాజకీయ లబ్ధే ప్రధానం" అని బీజేపీ అధికార ప్రతినిధి సుధాన్షు త్రివేది ఆరోపించారు. అసాంఘిక శక్తులతో రాహుల్ కలిసిపోయారని బీజేపీ చీఫ్ నితిన్ నబీన్ అన్నారు. మరోవైపు తోపులాట వేళ మహిళా పోలీసులతో కొందరు కార్యకర్తలు అసభ్యంగా ప్రవర్తించారనే ఆరోపణలపై ఢిల్లీ పోలీసులు దర్యాప్తు ఆరంభించారు. ఘటనాస్థలిలోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని ఢిల్లీ పోలీసులు తెలిపారు. అంకిత్ అనే కానిస్టేబుల్ యూనిఫామ్ చింపేసిమరీ కొట్టడంతో అతనికి సమీప ఆర్ఎంఎల్ ఆస్పత్రిలో చికిత్సనందిస్తున్నారు. పలువురు ఎంపీలుసహా 91 మందిని పోలీసులు అరెస్ట్‌చేసి తర్వాత వదిలేశారు. గురువారం సైతం ఉద్యమం కొనసాగే సూచనలు ఉన్నాయని విపక్ష పార్టీల కీలక నేతలు సూచనప్రాయంగా తెలిపారు. ఇది పార్టీలకతీతంగా జరుగుతున్న ఉద్యమం అని కాంగ్రెస్ ప్రకటించింది. దీంతో ఢిల్లీలో పోలీసుల మోహరింపు రోజురోజుకూ పెరుగుతోంది. అయితే బుధవారం ధర్నాలో ఎస్పీ, శివసేన(యూబీటీ), శరద్‌పవార్ సారథ్యంలోని ఎన్సీపీ–ఎస్పీ ఎంపీలు పాల్గొనలేదు.

100 ఎఫ్ఐఆర్‌లే లక్ష్యం...

మెరుపు ధర్నాకు ముందు మీడియాతో రాహుల్ మాట్లాడారు. "మోదీ ప్రజావ్యతిరేక పరిపాలనను తప్పుబడుతూ నేను ఉద్యమించిన ప్రతిసారీ నాపై ఎఫ్ఐఆర్ నమోదుచేస్తున్నారు. తాజాగా అవి 45కు పెరిగాయి. 100 కేసులే నా లక్ష్యం. వంద దాటాకా కూడా నా పోరాటం కొనసాగుతుంది. ప్రతి ఎఫ్ఐఆర్‌ను ఛాతీపై ధరించే మెడల్‌గా భావిస్తా. జ్ఞానేశ్ సీఈసీ పదవి నుంచి దిగిపోయేదాకా విపక్షాల ఉద్యమం ఆగదు. మొదట్నుంచీ మాకు మద్దతిస్తూ ఉద్యమంలో మమేకమై, అరెస్టయిన ఎంపీలకు నా అభినందనలు, కృతజ్ఞతలు" అని అన్నారు.

ఓటు హక్కును హరించొద్దు

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. ఇప్పటికే తొలగించిన అర్హుల ఓట్లను వెంటనే పునరుద్ధరించాలని కోరారు. దేశ ప్రజల ఓటు హక్కును హరించేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆయన ఆరోపించారు. ఓటర్ల జాబితాలో పారదర్శకత, విశ్వసనీయత ఉండాలని పేర్కొన్నారు. బుధవారం ఢిల్లీలో రాహుల్‌గాంధీ ఉన్న పోలీస్‌స్టేషన్‌కు వెళ్లిన సందర్భంగా రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఓట్ల తొలగింపు అంశం కాంగ్రెస్ లేదా ఇతర రాజకీయ పార్టీలకు సంబంధించినది కాదని, కోట్లాది మంది ప్రజల ఓటు హక్కుతో ముడిపడిన అంశమని అన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు సహా బలహీన వర్గాల ఓట్లను లక్ష్యంగా చేసుకుని తొలగిస్తున్నారని ఆరోపించారు. అర్హులైన ప్రతి ఓటును తిరిగి జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు.

సీఈసీ రాజీనామా వరకు పోరు

కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేసే వరకు తమ పోరాటం కొనసాగుతుందని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన రాజ్యాంగ సంస్థ అని అన్నారు. గతంలో ఈడీ, సీబీఐ, ఆదాయపు పన్ను శాఖలను రాజకీయ ప్రత్యర్థులపై ఉపయోగించుకున్న కేంద్ర ప్రభుత్వం.. ఇప్పుడు ఎన్నికల సంఘాన్ని కూడా రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటోందని ఆరోపించారు. ప్రజల ఓట్లను తొలగించి ఎన్నికల ఫలితాలను తమకు అనుకూలంగా మార్చే ప్రయత్నాలను కాంగ్రెస్ అడ్డుకుంటుందని చెప్పారు. అవసరమైతే ఈ పోరాటాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని, రాజ్యాంగ పరిరక్షణ కోసం వీధుల నుంచి పార్లమెంట్ వరకు ఉద్యమం కొనసాగుతుందని పేర్కొన్నారు.

'జీకే గో బ్యాక్' కొనసాగుతుంది

గతంలో స్వాతంత్ర్య పోరాటంలో 'సైమన్ గో బ్యాక్' నినాదం కీలక పాత్ర పోషించిందని రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. ఇప్పుడు 'ఎస్ఐఆర్ గో బ్యాక్', 'జీకే గో బ్యాక్' ఉద్యమం కొనసాగుతోందని అన్నారు. జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేసే వరకు ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు. గతంలో రైతుల ఉద్యమం సందర్భంగా ప్రజల ఒత్తిడికి కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గాల్సి వచ్చిందని పేర్కొంటూ.. ఇప్పుడు కూడా ప్రజల ఒత్తిడికి తలొగ్గాల్సిందేనన్నారు.

రాహుల్‌గాంధీ అరెస్టు ప్రజాస్వామ్యంపై దాడి

ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ రాజీనామా చేయాలని రాహుల్‌గాంధీ డిమాండ్ చేస్తే ఆయనపై చర్యలు తీసుకోవడం దారుణమని రేవంత్‌రెడ్డి అన్నారు. రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, మల్లికార్జున్ ఖర్గేలను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యంపై దాడి చేయడమేనని విమర్శించారు. ప్రశ్నించే ప్రతిపక్ష నేతలను అణచివేయడం ద్వారా సమస్య పరిష్కారం కాదన్నారు. వారిపై పోలీసులు వ్యవహరించిన తీరుతో కేంద్ర ప్రభుత్వ అసహనం బయటపడిందని ఆరోపించారు.

ఇది ప్రజల ఉద్యమం

ఓటు హక్కు పరిరక్షణ కోసం జరుగుతున్నది కాంగ్రెస్ పార్టీ ఉద్యమం మాత్రమే కాదని, ఇండియా కూటమి, ప్రజల ఉద్యమమని రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజల హక్కులను కాలరాసిన వారు చివరకు ప్రజల కోర్టులోనే సమాధానం చెప్పాల్సి వస్తుందని వ్యాఖ్యానించారు. ప్రజలు ఒక్కటై గొంతెత్తితే ప్రభుత్వం తప్పనిసరిగా వినాల్సిందేనని అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడేందుకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.ఓటు హక్కు పరిరక్షణ కోసం నేడు(గురువారం) నెక్లెస్ రోడ్ నుంచి రాజ్‌భవన్ వరకు 'చలో లోక్ భవన్' కార్యక్రమం నిర్వహించనున్నట్లు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ తెలిపారు. రాహుల్‌గాంధీని వరుసగా రెండోసారి అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి మచ్చ అని ఆయన విమర్శించారు. రాజకీయంగా ఎదుర్కోలేకే కేంద్ర ప్రభుత్వం అరెస్టుల మార్గాన్ని ఎంచుకుందని ఆరోపించారు. ప్రతిపక్ష, ఇండియా కూటమి నేతలపై కక్షసాధింపు చర్యలు సరికాదని పేర్కొంటూ.. ఓటు హక్కు పరిరక్షణ కోసం నిర్వహించే 'చలో లోక్ భవన్'లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని మహేష్‌కుమార్‌గౌడ్ పిలుపునిచ్చారు.

ట్రూ అప్ ఛార్జీల భారాన్ని తప్పించాలంటే కుంటిసాకులా?

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బుధవారం మీడియా సమావేశం సందర్భంగా చేసిన వ్యాఖ్యలపై హరీశ్ రావు ఒక ప్రకటనలో స్పందించారు.

ప్రతిపక్షం అడుగుతున్న ప్రశ్నలకు డిప్యూటీ సీఎం ఎందుకు సమాధానం చెప్పలేక పోయారని నిలదీశారు. విద్యుత్ వినియోగదారులపై ట్రూ అప్ చార్జీల పేరిట రూ. 5,420 కోట్ల భారం మోపడం గురించి తాము ప్రశ్నిస్తే, దానిపై ఒక్క మాట కూడా మాట్లాడకుండా వెళ్లిపోవడం ప్రజా పాలన అంటారా అని ప్రశ్నించారు. రూ. 5,420 కోట్ల భారం ప్రజల నుంచి ముక్కు పిండి వసూలు చేస్తామని భట్టి విక్రమార్క పక్కనే కూర్చొని అధికారులతో చెప్పించడం కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక పాలనకు నిదర్శనమని ఎద్దేవా చేశారు. రైతులు రోడ్ల మీదకు వచ్చి కరెంట్ కోసం ధర్నాలు చేస్తుంటే, కోతలే లేవు అని చెప్పడం మీకే చెల్లింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏనాడైనా రైతులు రోడ్లెక్కారా? మీరు తెస్తానన్న అనాటి రోజుకు ఇవేనా అని ప్రశ్నించారు.భారత ప్రభుత్వ బొగ్గు మంత్రిత్వ శాఖ ఎస్సీసీఎల్ గనుల నుంచి 14 ఎంటీపీఏ జీ–9 గ్రేడ్ బొగ్గును యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌కు కేటాయించిందని, అయినా కేటాయింపు లేదని డిప్యూటీ సీఎం చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఎల్ ని నో సాకు చెబుతూ యాదాద్రిలో 3000 మెగావాట్లు, భద్రాద్రిలో 540 మెగావాట్లు, కేటీపిఎస్ లో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అగిన మాట నిజం కాదా? ఇది మీ పరిపాలన వైఫల్యం కాకుంటే మరేమిటి? అని హరీశ్ రావు నిలదీశారు. రాష్ట్రంలో మొత్తంగా 140 మిలియన్ యూనిట్ల కెపాసిటీ ఉంటే 89 మిలియన్ యూనిట్లు మాత్రమే ఉత్పత్తి చేస్తున్నట్లు మీరే చెప్పారు కదా.. ఇది మీ వైల్యం కాదా? బొగ్గు ఉన్న దగ్గరే విద్యుత్ ప్లాంట్ ఉండాలె అని చెబుతున్న మీరు, నాటి కాంగ్రెస్ ప్రభుత్వం రాయలసీమలో నీళ్లు, బొగ్గు లేని చోట థర్మల్ ప్లాంట్ పెట్టింది నిజం కాదా? ఆనాడు ఎందుకు మౌనంగా ఉన్నారు? సింగరేణిలో సైట్ విజిట్ సర్టిఫెట్ అనే నిబంధన పెట్టి అధిక ధరలకు టెండర్లు కట్టబెట్టి, అనుయాయులకు లబ్ధి చేకూర్చింది మీ ప్రభుత్వం కాదా? ఇప్పటికీ ఆ టెండర్లు రద్దు చేయనిది, విచారణ జరపంది నిజం కాదా అని నిలదీశారు.

మన రాష్ట్ర విద్యుత్ అవసరాలు పక్కన పెట్టి, సింగరేణి నిర్మిస్తున్న 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ను రాజస్తాన్ రాష్ట్రానికి ఇవ్వాలని మీరు ఒప్పందం చేసుకున్నది స్వయంగా మీరు కాదా? ఇది రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బ తీసే నిర్ణయం కాక మరేమిటి అని ప్రశ్నించారు. రూపాయి పెట్టుబడి లేకుండా, తక్కువ ధరకు 1600 మెగావాట్ల విద్యుత్ ను మన రాష్ట్రానికి ఎన్టీపీసీ సరఫరా చేస్తానన్నా దాన్ని తిరస్కరించి, ఈరోజు విద్యుత్ కోతలకు కారణం అయ్యింది మీరు కాదా? 40లక్షల టన్నుల బొగ్గు నిల్వలు లేనివి ఉన్నట్లు చూపి ఇన్కమ్ టాక్స్, కోల్ సెస్, డీఎంఎఫ్ టీ చెల్లించి మోసం చేసింది నిజం కాదా అన్నారు. ఆ 40 లక్షల టన్నుల బొగ్గు ఎటు పోలేదని బుకాయించిన మీరు, ఈనాడు బొగ్గు కొరత ఉందని చెప్పడం తలా తోక లేని వ్యవహారం కాదా? నిజంగా ఆ 40 ఆ లక్షల టన్నుల బొగ్గు ఉండి ఉంటే, ఈరోజు కరెంట్ కష్టాలు ఎందుకు ఉంటాయి అని హరీశ్ రావు నిలదీశారు.

ఆరోపించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బుధవారం మీడియా సమావేశం సందర్భంగా చేసిన వ్యాఖ్యలపై హరీశ్ రావు ఒక ప్రకటనలో స్పందించారు.

ప్రతిపక్షం అడుగుతున్న ప్రశ్నలకు డిప్యూటీ సీఎం ఎందుకు సమాధానం చెప్పలేక పోయారని నిలదీశారు. విద్యుత్ వినియోగదారులపై ట్రూ అప్ చార్జీల పేరిట రూ. 5,420 కోట్ల భారం మోపడం గురించి తాము ప్రశ్నిస్తే, దానిపై ఒక్క మాట కూడా మాట్లాడకుండా వెళ్లిపోవడం ప్రజా పాలన అంటారా అని ప్రశ్నించారు. రూ. 5,420 కోట్ల భారం ప్రజల నుంచి ముక్కు పిండి వసూలు చేస్తామని భట్టి విక్రమార్క పక్కనే కూర్చొని అధికారులతో చెప్పించడం కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక పాలనకు నిదర్శనమని ఎద్దేవా చేశారు. రైతులు రోడ్ల మీదకు వచ్చి కరెంట్ కోసం ధర్నాలు చేస్తుంటే, కోతలే లేవు అని చెప్పడం మీకే చెల్లింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏనాడైనా రైతులు రోడ్లెక్కారా? మీరు తెస్తానన్న అనాటి రోజుకు ఇవేనా అని ప్రశ్నించారు.భారత ప్రభుత్వ బొగ్గు మంత్రిత్వ శాఖ ఎస్సీసీఎల్ గనుల నుంచి 14 ఎంటీపీఏ జీ–9 గ్రేడ్ బొగ్గును యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌కు కేటాయించిందని, అయినా కేటాయింపు లేదని డిప్యూటీ సీఎం చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఎల్ ని నో సాకు చెబుతూ యాదాద్రిలో 3000 మెగావాట్లు, భద్రాద్రిలో 540 మెగావాట్లు, కేటీపిఎస్ లో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అగిన మాట నిజం కాదా? ఇది మీ పరిపాలన వైఫల్యం కాకుంటే మరేమిటి? అని హరీశ్ రావు నిలదీశారు. రాష్ట్రంలో మొత్తంగా 140 మిలియన్ యూనిట్ల కెపాసిటీ ఉంటే 89 మిలియన్ యూనిట్లు మాత్రమే ఉత్పత్తి చేస్తున్నట్లు మీరే చెప్పారు కదా.. ఇది మీ వైల్యం కాదా? బొగ్గు ఉన్న దగ్గరే విద్యుత్ ప్లాంట్ ఉండాలె అని చెబుతున్న మీరు, నాటి కాంగ్రెస్ ప్రభుత్వం రాయలసీమలో నీళ్లు, బొగ్గు లేని చోట థర్మల్ ప్లాంట్ పెట్టింది నిజం కాదా? ఆనాడు ఎందుకు మౌనంగా ఉన్నారు? సింగరేణిలో సైట్ విజిట్ సర్టిఫెట్ అనే నిబంధన పెట్టి అధిక ధరలకు టెండర్లు కట్టబెట్టి, అనుయాయులకు లబ్ధి చేకూర్చింది మీ ప్రభుత్వం కాదా? ఇప్పటికీ ఆ టెండర్లు రద్దు చేయనిది, విచారణ జరపంది నిజం కాదా అని నిలదీశారు.

మన రాష్ట్ర విద్యుత్ అవసరాలు పక్కన పెట్టి, సింగరేణి నిర్మిస్తున్న 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ను రాజస్తాన్ రాష్ట్రానికి ఇవ్వాలని మీరు ఒప్పందం చేసుకున్నది స్వయంగా మీరు కాదా? ఇది రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బ తీసే నిర్ణయం కాక మరేమిటి అని ప్రశ్నించారు. రూపాయి పెట్టుబడి లేకుండా, తక్కువ ధరకు 1600 మెగావాట్ల విద్యుత్ ను మన రాష్ట్రానికి ఎన్టీపీసీ సరఫరా చేస్తానన్నా దాన్ని తిరస్కరించి, ఈరోజు విద్యుత్ కోతలకు కారణం అయ్యింది మీరు కాదా? 40లక్షల టన్నుల బొగ్గు నిల్వలు లేనివి ఉన్నట్లు చూపి ఇన్కమ్ టాక్స్, కోల్ సెస్, డీఎంఎఫ్ టీ చెల్లించి మోసం చేసింది నిజం కాదా అన్నారు. ఆ 40 లక్షల టన్నుల బొగ్గు ఎటు పోలేదని బుకాయించిన మీరు, ఈనాడు బొగ్గు కొరత ఉందని చెప్పడం తలా తోక లేని వ్యవహారం కాదా? నిజంగా ఆ 40 ఆ లక్షల టన్నుల బొగ్గు ఉండి ఉంటే, ఈరోజు కరెంట్ కష్టాలు ఎందుకు ఉంటాయి అని హరీశ్ రావు నిలదీశారు.

దసరా టీజీఎస్ఆర్టీసీ సన్నద్ధం

(మొదటి పేజీ తరువాయి)

సదుపాయం, మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయనుంది. ప్రధాన పండుగులు, ప్రత్యేక సందర్భాల్లో ప్రజలకు రవాణా పరంగా ఇబ్బందులు తలెత్తకుండా వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు స్పెషల్ సర్వీసులను ఆర్టీసీ యాజమాన్యం నడుపుతోంది. తిరుగు ప్రయాణంలో స్పెషల్ బస్సుల్లో ప్రయాణికుల రద్దీ ఏమాత్రం లేనప్పటికీ రద్దీ ఉన్న రూట్లలో ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఖాళీ బస్సులను త్వరతగతిన సంస్థ వెనక్కి తెప్పిస్తుంది. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా వాటిని ఆయా రూట్లలో నడిపిస్తుంది. ఆ స్పెషల్ బస్సులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చులు, నిర్వహణ మేరకు టికెట్ ధరను సవరించుకోవాలని 2003లో జీవో నంబర్ 16 ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో నడిచే స్పెషల్ బస్సుల్లో మాత్రమే 1.5 వరకు టికెట్ ధరలను సవరించుకునే వెసులుబాటును సంస్థకు ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం ప్రతి ప్రధాన పండుగకు 1.5 వరకు టికెట్ ధరలను ఉమ్మడి కార్పొరేషన్గా ఉన్నప్పటి నుండి అమలు చేస్తుంది. టీజీఎస్ఆర్టీసీ ఏర్పడిన నాటి నుండి ప్రతి ప్రధాన పండుగకు దీన్ని అమలు చేస్తుంది. ఈ దసరా పండుగకు నడిపే ప్రత్యేక బస్సులకు రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం 1.5 వరకు టికెట్ ధరలను టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం సవరించింది. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలకు తిరిగే స్పెషల్ బస్సులకు మాత్రమే సవరించిన చార్జీలు వర్తిస్తాయి. ఈ నెల 9, 10,16,17 తేదీలతో పాటు తిరుగు ప్రయాణ రద్దీ ఎక్కువగా ఉండే 25,26 తేదీల్లో మాత్రమే సవరించిన చార్జీలు అమల్లో ఉంటాయి. స్పెషల్ బస్సులు మినహా రెగ్యులర్ బస్సుల్లో సాధారణ చార్జీలే అమల్లో ఉంటాయి. రాష్ట్ర ప్రభుత్వ మహాలక్ష్మి పథకంలో భాగంగా దసరా కు నడిపే పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరి, మెట్రో ఎక్స్ ప్రెస్ రెగ్యులర్ , స్పెషల్ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు రవాణా సదుపాయం యథావిధిగా అమల్లో ఉంటుందని టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వై.నాగిరెడ్డి స్పష్టం చేశారు. టీజీఎస్ఆర్టీసీ బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్‌ను www.tgsrtcbus.in వెబ్ సైట్ లో బుక్ చేసుకోవాలని యాజమాన్యం తెలిపింది. దసరా కు స్వంత ఊర్లకు వెళ్లే ప్రయాణీకులు ప్రత్యేక బస్సులకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040–69440000, 040–23450033 లలో సంప్రదించాలని యాజమాన్యం సూచించింది.

బొగ్గు సరఫరా లేకుండా ప్లాంటు ఎలా నిర్మిస్తారు?

(మొదటి పేజీ తరువాయి)

విద్యుత్ ప్లాంట్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్న వారికి ఇక నుంచి వారానికి ఒకసారి డాక్యుమెంటరీ ఆధారాలతో సమాధానం ఇస్తామని భట్టి ప్రకటించారు. బుధవారం విద్యుత్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిత్తల్, సింగరేణి, విద్యుత్ సంస్థల సీఎండీలు బుద్ధప్రకాష్, కృష్ణభాస్కర్, ముషారఫ్, హరీష్, జితేష్ వి.పాటిల్‌లతో కలసి మీడియాతో మాట్లాడారు. "పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఏం చేశారో చెప్పకుండా ప్రతిపక్షంలో ఉన్నారని భారాస నేత హరీశ్‌రావు ఏదిపడితే అది మాట్లాడటం సరికాదు. రాజకీయ విమర్శల కోసం విద్యుత్ సంస్థలు, సింగరేణి వంటి ప్రభుత్వ రంగ సంస్థలపై ప్రజల్లో అపోహలు సృష్టించడం రాష్ట్ర ప్రయోజనాలకు మంచిది కాదు. రాజకీయ లబ్ధి కోసం రాష్ట్రానికి నష్టం కలిగించే వ్యాఖ్యలు చేయవద్దని హరీశ్‌రావుకు చెబుతున్నా. విద్యుత్ డిమాండ్ విపరీతంగా పెరిగిన పరిస్థితుల్లోనూ సరఫరాలో అంతరాయం లేకుండా చూస్తున్న జెన్‌కో, ట్రాన్స్‌కో, డిస్కంల అధికారులు, సిబ్బందిని ప్రశంసించాల్సింది పోయి కొందరు నాయకులు తప్పుడు సమాచారంతో ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నారు. డిస్కంలు, ట్రాన్స్‌కో, జెన్‌కోలను ప్రైవేటీకరించబోతున్నామని, లిస్టెడ్ కంపెనీలుగా మార్చబోతున్నామని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదు. ప్రభుత్వ సంస్థలను కాపాడుకోవాలనే నెహ్రూ విధానం మాది. యాదాద్రి ప్లాంట్‌కు బొగ్గు లింకేజీపై గత పాలకులకు ముందుచూపు లేదు. జీ9 గ్రేడ్ రకం బొగ్గు అందుబాటులో లేకపోయినా 2018లో 7 మిలియన్ టన్నులు సింగరేణి నుంచి కేటాయిస్తామని, మరో 7 మిలియన్ టన్నులు విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటామని తెలిపారు. 2022 ఏప్రిల్‌లో ఆ ఒప్పందాన్ని రద్దు చేసి సింగరేణి నుంచే మొత్తం 14 మిలియన్ టన్నులూ సరఫరా చేస్తామని చెప్పారు. అయితే 2022–23 ఆర్థిక సంవత్సరంలో సిగరేణిలో జీ9 గ్రేడ్ రకం బొగ్గు ఉత్పత్తి కేవలం 1.71 మిలియన్ టన్నులే. అప్పటికే ఉన్న పాత ప్లాంట్లకే అది సరిపోలేదు. మరి 14 మిలియన్ టన్నులు సింగరేణి నుంచి ఇస్తామని ఎలా ఒప్పందం చేశారు? ఇది వాస్తవమా.. కాదా చెప్పాలని హరీశ్‌రావుకు సవాల్ విసురుతున్నా. యాదాద్రి విద్యుత్ ఉత్పత్తి వ్యయం యూనిట్‌కు రూ.6.66 అవుతుంది. ఈ ధర ఎక్కువగా ఉండటంతో తెలంగాణ ప్రజలపైనే ఆర్థికభారం భారం పడుతుంది. ఈ పాపం భారాస పాలకులదే" అని భట్టి విమర్శించారు. ట్రూఅప్ ఛార్జీలపై హరీశ్‌రావు విమర్శలను విలేకరులు ప్రస్తావించగా భట్టి.. దక్షిణ డిస్కం జితేష్‌ను వివరించాలని మైక్ ఇచ్చారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు ఈఆర్సీ నిర్ణయం తీసుకుందని జితేష్ తెలిపారు.

విమాన ఇంజిన్ల రంగంలో భారత్ ఆత్మ నిర్భరత

(మొదటి పేజీ తరువాయి)

భారత రక్షణ రంగ చరిత్రలో కీలక ఘట్టంగా నిలిచింది. భారతీయ సైనిక విమానాలు, హెలికాప్టర్లకు కావాల్సిన ఇంజిన్ల తయారీ, ఓవర్‌హాలింగ్ సేవలను ఒడిశాలోని హెచ్ఏఎల్ కోరాపుట్ డివిజన్ అందిస్తుంది. వాయుసేనలో ప్రధాన యుద్ధ విమానమైన సుఖోయ్ విమానాల్లో వాడే అత్యంత శక్తిమంతమైన ఇంజిన్లను, మిగ్ 29, 27, 21 టర్బోజెట్ ఇంజిన్లను, ధ్రువ్ హెలికాప్టర్‌లో వాడే టర్బో షాఫ్ట్ ఇంజిన్‌లను ఇక్కడే స్వయంగా ఉత్పత్తి చేస్తున్నారు. "మొదట్లో వీటికి కావాల్సిన లోహాలను విదేశాల నుంచి దిగుమతి చేసుకునేవాళ్లం. ఇప్పుడు స్వయం సమృద్ధి సాధించాం. అధిక ఉష్ణోగ్రతలను తట్టుకునే కీలక లోహాలను దేశీయంగానే సమకూర్చుకోవడం ద్వారా ఈ విజయం సాధ్యమైంది" అని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఒడిశాలో జరిగిన కార్యక్రమంలో మిధానిని అభినందించారు. భావి అవసరాల కోసం మరిన్ని వ్యూహాత్మక లోహాలను అందించేందుకు మిధాని కట్టుబడి ఉందని మిధాని సీఎండీ డాక్టర్ ఎస్.వి.ఎస్.నారాయణమూర్తి పేర్కొన్నారు.

చేసి చూపిద్దాం

(మొదటి పేజీ తరువాయి)

చేసి చూపిద్దాం(వుయ్ విల్ డూ ఇట్) అనే కొత్త నినాదాన్ని ప్రధానమంత్రి వినిపించారు. ప్రజలందరి ఉమ్మడి కృషితో 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని కచ్చితంగా సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. మోదీ పాతికేళ్ల ప్రస్థానాన్ని పురస్కరించుకొని బుధవారం ఢిల్లీలో 'వికసిత్ భారత్ సంకల్ప్ సభ' నిర్వహించారు. బీజేపీ నేతలు, కార్యకర్తలు, మోదీ అభిమానులు భారీగా తరలివచ్చారు. మోదీ మాట్లాడుతూ.. వివిధ రంగాల్లో తమ ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రస్తావించారు. ఒకప్పుడు అసాధ్యంగా భావించినవి నేడు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. 2026లో మనం కంటున్న 'అభివృద్ధి చెందిన భారత్'అనే కల కచ్చితంగా సాకారం అవుతుందని, దేశం ఇప్పుడు ఇక్కడే ఆగిపోవడానికి ఎటువంటి కారణం లేదని ఉద్ఘాటించారు. వందేళ్ల క్రితం మన జనాభా 40 కోట్ల కంటే తక్కువగా ఉండేదని, నేడు 140 కోట్లకు చేరిందని అన్నారు. 140 కోట్ల మంది పౌరులు కలిసి 2047 నాటికి 'వికసిత్ భారత్'ను నిర్మిస్తారని పునరుద్ఘాటించారు. ప్రధానమంత్రి ఇంకా ఏం మాట్లాడారంటే.. "ఎన్నికల సమయంలో కులపరమైన విభజనలు ఒక ప్రధాన సవాలుగా మారుతున్నాయి. ఓటు బ్యాంకు ప్రయోజనాల కోసం రాజకీయంగా విడిపోవడం దేశం ఎదుర్కొంటున్న అత్యంత క్లిష్టమైన సవాళ్లలో ఒకటి. ఏదైనా ఆపద వచ్చినప్పుడు అది వర్గం లేదా కులానికి అతీతంగా అందరిపైనా ప్రభావం చూపుతుందని గుర్తుంచుకోవాలి. రైతు పొలంలో నీటి కొరత ఏర్పడినప్పుడు, ఆ సమస్య కేవలం ఒక కులానికే పరిమితమవుతుందా? విద్యుత్ లేనప్పుడు చీకటి కేవలం ఒక వర్గానికే అలుముకుంటుందా? సమస్య అందరికీ సంబంధించినదైనప్పుడు పరిష్కారం కూడా అందరికీ వర్తించేలా ఉండాలి. కేవలం పదేళ్లలో 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుండి బయటపడగలరని ఎవరైనా ఊహించారా? కానీ. భారత్ దీనిని సాధ్యం చేసి చూపించింది. అందుకే 140 కోట్ల మంది భారతీయుల శక్తి సామర్థ్యాలపై నాకు సంపూర్ణ విశ్వాసం ఉంది. మన దేశం రూపాంతరం చెందడాన్ని ప్రత్యక్షంగా చూస్తున్నాం. ఫలితాలు కళ్లముందే కనిపిస్తున్నాయి. 2047 నాటికి వికసిత్ భారత్: మనం చేసి చూపిద్దాం. అగ్రశ్రేణి 3 ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా భారత్: మనం చేసి చూపిద్దాం. స్వయం సమృద్ధి: మనం చేసి చూపిద్దాం. ప్రపంచ తయారీ కేంద్రంగా ఎదగడం: మనం చేసి చూపిద్దాం. ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వడం: మనం చేసి చూపిద్దాం. అంతరిక్షంలోకి అడుగుపెట్టడం: మనం చేసి చూపిద్దాం. ఈ శక్తి, ఈ ఉత్సాహం, ఈ ఆత్మవిశ్వాసం అద్భుతమైనవి. దూరదృష్టితో కూడిన విధానాలు, అవిశ్రాంత కృషి ద్వారా ఈ లక్ష్యాలను సాధిస్తాం.





రాంనగర్ ఆటో స్టాండ్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక





కరీంనగర్, అక్టోబర్ 7 (ప్రజాతీర్పు ప్రతినిధి)

రాంనగర్ ఆటో స్టాండ్‌లో బుధవారం నిర్వహించిన ఎన్నికల్లో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆటో కార్మికుల సమక్షంలో జరిగిన ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఎలగందుల చంద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా బండ లింగమూర్తి, ఉపాధ్యక్షుడిగా సర్దన రమేష్, కోశాధికారిగా ఎండీ ఇస్మాయిల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈసీ మెంబర్లుగా రా పెల్లి చందు, భూసారపు రాములు, తొర్తి రాజేష్, గోనెపెల్లి సత్యం, మనుకొండ పరశురాములు ఎన్నికయ్యారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి కరీంనగర్ ఆటో కార్మిక సంక్షేమ సంఘం అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఆటో కార్మికుల సంక్షేమం కోసం నూతన కార్యవర్గం సమష్టిగా కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు.



సీఈఐఆర్‌తో పోయిన మొబైల్ రికవరీ

కరీంనగర్ అక్టోబర్ 07 (ప్రజాతీర్పు ప్రతినిధి)

సీఈఐఆర్ సాంకేతికతను వినియోగించి కరీంనగర్ రూరల్ పోలీసులు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను రికవరీ చేశారు. బొమ్మకల్ చల్మెడ మెడికల్ హాస్పిటల్‌కు చెందిన వైద్య విద్యార్థి డా. సాయి ప్రకాశ్ మొబైల్ పోగొట్టుకోవడంతో రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సీఈఐఆర్ ద్వారా ఫోన్ ఆచూకీని గుర్తించిన పోలీసులు పెద్దపల్లి నుంచి స్వాధీనం చేసుకుని, రూరల్ ఇన్‌స్పెక్టర్ ఏ. నిరంజన్‌రెడ్డి చేతుల మీదుగా బాధితుడికి అందజేశారు. మొబైల్ రికవరీలో కృషి చేసిన సాంకేతిక బృందం కానిస్టేబుళ్లను ఇన్‌స్పెక్టర్ అభినందించారు.



ఇండోర్‌లో అదరగొట్టిన కోరుట్ల-మెట్పల్లి క్రీడాకారులు..
జాతీయ తైక్వాండోలో స్వర్ణ పతకాల పంట!

కోరుట్ల/మెట్పల్లి, అక్టోబర్ 07 ప్రజాతీర్పు

మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నగరంలో అక్టోబర్ 2 నుంచి 4వ తేదీ వరకు తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి తైక్వాండో చాంపియన్‌షిప్‌లో కోరుట్ల, మెట్పల్లి ప్రాంతాలకు చెందిన మాస్టర్ తైక్వాండో క్లబ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ క్రీడాకారులు సత్తా చాటారు.తెలంగాణ రాష్ట్రం తరఫున పోటీల్లో పాల్గొన్న ఏడుగురు క్రీడాకారులు ప్రతిభ కనబరచగా, సబ్-జూనియర్ మిక్స్‌డ్ పూమ్సే పెయిర్ విభాగంలో గాజుల వరలక్ష్మి, బలగం హితార్థ్ అద్భుత ప్రదర్శనతో స్వర్ణ పతకాలు సాధించారు. జాతీయ స్థాయిలో బంగారు పతకాలు సాధించి తెలంగాణ రాష్ట్రంతో పాటు కోరుట్ల--మెట్పల్లి ప్రాంతాలకు, తమ అకాడమీకి గర్వకారణంగా నిలిచారు.పోటీల అనంతరం బుధవారం రాష్ట్రానికి తిరిగి వచ్చిన క్రీడాకారులకు తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు ముతా శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ కురువ శ్రీహరి, ట్రెజరర్ జి. సంతోష్ కుమార్ ఘన స్వాగతం పలికి అభినందించారు.అకాడమీ ఫౌండర్, నేషనల్ రిఫరీ, తైక్వాండో కోచ్ నావనంది రమేష్ మాట్లాడుతూ.. తమ అకాడమీ క్రీడాకారులు జాతీయ స్థాయిలో స్వర్ణ పతకాలు సాధించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. క్రీడాకారుల క్రమశిక్షణ, కఠోర శ్రమ, నిరంతర సాధనతో పాటు తల్లిదండ్రులు, కోచ్‌ల ప్రోత్సాహమే విజయానికి కారణమని తెలిపారు.

మద్నూర్ రైల్వే స్టేషన్ ఏర్పాటుపై కీలక ముందడుగు

మద్నూర్/ అక్టోబర్ 07(ప్రజా తీర్పు):



మద్నూర్ మండల ప్రజల చిరకాల రైల్వే స్టేషన్ డిమాండ్‌పై కీలక పరిణామం చోటుచేసుకుంది. మద్నూర్‌లో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలంటూ బండివార్ హనుమాన్లు చేసిన వినతికి స్పందించిన దక్షిణ మధ్య రైల్వే -- హైదరాబాద్ డివిజన్ అధికారులు ఈ అంశంపై ఫీల్డ్ అసెస్‌మెంట్/సర్వే నిర్వహించినట్లు లేఖ ద్వారా తెలియజేశారు. ప్రజా రవాణా అవసరాలు, మద్నూర్ ప్రాంత అభివృద్ధి, ప్రయాణికుల రద్దీ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని రైల్వే స్టేషన్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు అధికారిక లేఖలో పేర్కొన్నారు.మద్నూర్ ప్రాంతంలో రైల్వే స్టేషన్ ఏర్పాటుతో ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగు పడటంతో పాటు మద్నూర్ మండల అభివృద్ధికి, వాణిజ్య కార్యకలాపాలకు మరింత ఊతం లభిస్తుందని బండివార్ హనుమాన్లు తెలిపారు.

సైబర్ మోసాలకు చెక్ పెట్టాలంటే అప్రమత్తతే ఆయుధం

- "ఆగండి.. ఆలోచించండి.. సరిచూసుకోండి" అంటూ పోలీసుల అవగాహన

కరీంనగర్, అక్టోబర్ 7 (ప్రజాతీర్పు ప్రతినిధి)

సాంకేతికత పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరగాళ్లు సరికొత్త పద్ధతుల్లో ప్రజలను మోసం చేస్తున్నారని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం సూచించారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో సౌజన్యంతో రూపొందించిన "ఆగండి.. ఆలోచించండి.. సరిచూసుకోండి" అవగాహన పోస్టర్‌ను బుధవారం పోలీస్ కమిషనరేట్ హెడ్‌క్వార్టర్స్‌లోని ఆస్ట్రో కన్వెన్షన్‌లో సీపీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ తక్షణ రుణాల పేరుతో మోసపూరిత లోన్ యాప్‌లు ప్రజల కాంటాక్టులు, ఫొటోలు సేకరించి వేధింపులకు పాల్పడే అవకాశం ఉందన్నారు. గుర్తుతెలియని లోన్ యాప్‌లను డౌన్‌లోడ్ చేయవద్దని సూచించారు. బ్యాంకు అధికారులు, పోలీసులు, ప్రభుత్వ అధికారులమంటూ వచ్చే అనుమానాస్పద కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు, బ్యాంకు వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దన్నారు. సోషల్ మీడియాలో భారీ డిస్కౌంట్ల పేరుతో వచ్చే నకిలీ వెబ్‌సైట్ లింకులను నమ్మి ముందుగానే డబ్బులు చెల్లించవద్దని హెచ్చరించారు. అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకుండా ముందుగా వాటి నిజానిజాలను పరిశీలించాలని కోరారు.



సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కు కాల్ చేయండి

మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా గోల్డెన్ అవర్‌లో 1930 జాతీయ సైబర్ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలి. అలాగే ఎఎఎవతీఎఠీఅఎవ.స్వశీజ.అఅ అధికారిక పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని సీపీ సూచించారు. సైబర్ నేరాల నియంత్రణకు ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, టౌన్ ఇన్‌స్పెక్టర్లు, సైబర్ విభాగం ఎస్సై అనూష, సిబ్బంది, ఎస్ఆర్ కళాశాల జోనల్ ఇన్‌చార్జి తిరుపతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ద్విచక్ర వాహనాల దొంగల ముఠా అరెస్టు

19 వాహనాలు స్వాధీనం.. పలు చోరీ కేసులు ఛేదించిన పోలీసులు

కరీంనగర్, అక్టోబర్ 07 (ప్రజాతీర్పు ప్రతినిధి)

నగరంతో పాటు పరిసర ప్రాంతాల్లో వరుసగా జరుగుతున్న ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్న ముఠాను కరీంనగర్ టూ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి మొత్తం 19 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. "ప్రజలు వాహనాలను నిర్లక్ష్యంగా పార్క్ చేయకుండా, తప్పనిసరిగా తాళం వేసి భద్రతా చర్యలు పాటించాలి. వాహన చోరీలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం." అని పోలీసులు సూచించారు. అక్టోబర్ 7న కరీంనగర్‌లోని పద్మనగర్ చౌరస్తా వద్ద టూ టౌన్ పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా ద్విచక్ర వాహనంపై వెళ్తున్న నుస్తులాపూర్‌కు చెందిన లిపింగళి విజేందర్‌రెడ్డి (33), కాదరి స్వామి (27) లను అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో కరీంనగర్, ఎల్ఎండీ, వేములవాడ తదితర ప్రాంతాల్లో తాళాలు పగలగొట్టి ద్విచక్ర వాహనాలను చోరీ చేస్తున్నట్లు వెల్లడైంది. పోలీసుల విచారణలో విజేందర్‌రెడ్డి సుమారు 39 ద్విచక్ర వాహనాలను చోరీ చేసి స్వామికి విక్రయించినట్లు తేలింది. స్వామి వాటిలో కొన్నింటిని విక్రయించడంతో పాటు మరికొన్నింటిని ఇతరులకు విక్రయించినట్లు పోలీసులు గుర్తించారు. విజేందర్‌రెడ్డి ఇచ్చిన సమాచారం మేరకు అతని వద్ద ఉన్న 11 ద్విచక్ర వాహనాలు, కాదరి స్వామి వద్ద ఉన్న 5 వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. అలాగే చోరీ వాహనాలను కొనుగోలు చేసిన షేక్ ముబీన్ హుస్సేన్ (33), సయ్యద్ అబ్దుల్ హమీద్ (38) వద్ద నుంచి మరో 2 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ప్రాథమిక దర్యాప్తులో నిందితులకు కరీంనగర్ టూ టౌన్, వన్‌టౌన్, త్రీటౌన్, ఎల్ఎండీ, వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన పలు ద్విచక్ర వాహనాల చోరీ కేసులతో సంబంధం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. "చోరీ చేసిన వాహనం ఎక్కడ దాచినా.. సాంకేతికత సాయంతో పట్టుకుంటాం" చోరీ కేసులను ఛేదించి నిందితులను అరెస్టు చేయడంతో పాటు 19 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్న కరీంనగర్ టూ టౌన్ పోలీసు బృందాన్ని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అభినందించారు.



కరీంనగర్ ప్రభుత్వ ఆస్పత్రిలో MRI సేవలు ఎక్కడ?

- ప్రైవేట్ స్కానింగ్ కేంద్రాల్లో రూ.8 వేల నుంచి రూ.10 వేల వరకు భారం.. పేద రోగులకు ఇబ్బందులు

(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు, కరీంనగర్) అక్టోబర్ 07

కరీంనగర్‌లోని కేఎన్ఆర్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో వీ=× స్కానింగ్ సేవలు అందుబాటులో లేకపోవడంతో రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలువురు రోగులు, వారి బంధువులు ఆరోపిస్తున్నారు. ప్రమాదాల్లో గాయపడిన వారు, పక్షవాతం, మెదడు సంబంధిత వ్యాధులు, బ్రెయిన్ ట్యూమర్ తదితర సమస్యలతో బాధపడుతున్న రోగులకు వీ=× పరీక్షలు కీలకంగా ఉన్నప్పటికీ ప్రభుత్వ ఆస్పత్రిలో ఈ సదుపాయం అందుబాటులో లేకపోవడం ఆందోళన కలిగిస్తోందని వారు పేర్కొంటున్నారు. వీ=× పరీక్ష అవసరమైన రోగులు తప్పనిసరిగా ప్రైవేట్ స్కానింగ్ కేంద్రాలను ఆశ్రయించాల్సి వస్తోందని, అక్కడ ఒక్కో పరీక్షకు సుమారు రూ.8 వేల నుంచి రూ.10 వేల వరకు ఖర్చవుతోందని రోగుల బంధువులు చెబుతున్నారు. ఇప్పటికే వైద్య ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఈ అదనపు భారం పడుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కరీంనగర్‌లో ప్రభుత్వ వైద్య సేవలకు కీలక కేంద్రంగా కొనసాగుతున్న ఆస్పత్రిలో అత్యాధునిక నిర్ధారణ పరీక్షల సదుపాయాలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలని రోగులు కోరుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో వీ=× అవసరమైన రోగులను బయటకు పంపాల్సి వస్తే చికిత్సలో జాప్యం జరిగే అవకాశం ఉందని వారి బంధువులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలోనే వీ=× సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని రోగులు, వారి బంధువులు వైద్య ఆరోగ్య శాఖ అధికారులను కోరుతున్నారు. పేదలకు ఖరీదైన వైద్య పరీక్షల భారం తగ్గేలా ప్రభుత్వం తక్షణమే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అయితే ప్రస్తుతం వీ=× సేవలు ఎందుకు అందుబాటులో లేవు, పరికరం ఏర్పాటు లేదా సేవల పునరుద్ధరణకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు అనే అంశాలపై ఆస్పత్రి అధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది.

మైనార్టీ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా ఎంఏ నయీమ్ ప్రమాణ స్వీకారం

- కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలి: మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

కోరుట్ల, అక్టోబర్ 7 ప్రజాతీర్పు

జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం నూతన అధ్యక్షుడిగా నియమితులైన కోరుట్లకు చెందిన ఎంఏ నయీమ్ ప్రమాణ స్వీకార కార్యక్రమం కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి, తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు, రాష్ట్ర మైనార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్ఫాన్ అలీ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనపట్ల దినేష్, కాంగ్రెస్ సీనియర్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, గాజంగి నందయ్య, జువ్వాడి నర్సింగరావు కలిసి ఎంఏ నయీమ్‌కు నియామక పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న 'ఓట్ చోరీ' విధానాలను ప్రజలకు వివరించి చైతన్యపరచాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన వారికి నూతన రేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు సన్నబియ్యం పంపిణీ చేపట్టిందన్నారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రతి నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కోరుట్ల నియోజకవర్గానికి రూ.12 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరైందని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరిస్తున్న నాయకులు పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేస్తూ కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయాలని కోరారు. ఎంఏ నయీమ్‌కు జిల్లా మైనార్టీ అధ్యక్ష పదవి రావడానికి జువ్వాడి నర్సింగరావు కృషి చేశారని తెలిపారు.జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. నియోజకవర్గానికి పలు అభివృద్ధి పనులకు నిధులు తీసుకువస్తున్నట్లు తెలిపారు.ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఇప్పటివరకు సుమారు రూ.8 కోట్ల విలువైన చెక్కులను అందజేశామని, త్వరలో మరో రూ.60 లక్షల చెక్కులను అందించనున్నట్లు తెలిపారు. పార్టీ కోసం కష్టపడే వారికి నామినేటెడ్ పదవులు దక్కుతాయని, పార్టీకి వ్యతిరేకంగా పనిచేసే వారికి పదవులు ఉండవని స్పష్టం చేశారు.జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి నిర్లక్ష్యానికి గురైందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యత ఇస్తోందని, కోరుట్ల పాలిటెక్నిక్ కళాశాలకు నూతన కోర్సు మంజూరు చేసినట్లు తెలిపారు.కోరుట్ల ఆర్టీఏ కార్యాలయానికి సొంత భవనం ఏర్పాటు అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని, సానుకూల స్పందన లభించిందన్నారు. ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌పై ఆయన పలు విమర్శలు చేశారు.కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్, మెట్పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, కోరుట్ల మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్, మెట్పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, కోరుట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పన్నాల అంజిరెడ్డి, మెట్పల్లి మండల అధ్యక్షుడు రాజేందర్, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు శ్రీకాంత్, మల్లాపూర్ మండల అధ్యక్షుడు సోమయ్య, సర్పంచులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





బతుకమ్మ, విజయదశమి ఏర్పాట్లపై బీఆర్ఎస్ విమర్శలు

- నగరంలోని పలు ప్రాంతాల్లో లైటింగ్, పారిశుధ్యంపై దృష్టి పెట్టాలని డిమాండ్

(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు, కరీంనగర్) అక్టోబర్ 07



బతుకమ్మ, విజయదశమి పండుగల సందర్భంగా కరీంనగర్ నగరంలో మౌలిక సదుపాయాలు, లైటింగ్, పారిశుధ్య ఏర్పాట్లపై నగరపాలక సంస్థ మరింత దృష్టి సారించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. పండుగల సమయంలో నగరంలోని 66 డివిజన్లలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచులకు ఎంతో ప్రత్యేకమైనదని, విజయదశమి కూడా ప్రజలు ఘనంగా జరుపుకునే పండుగ అని పేర్కొన్న బీఆర్ఎస్ నాయకులు.. పండుగల సమయంలో వీధి దీపాలు, పారిశుధ్యం, రహదారుల పరిస్థితిపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. నగరంలోని పలు ప్రాంతాల్లో వీధి దీపాలు పనిచేయడం లేదని వారు ఆరోపించారు. ముఖ్యంగా గంజ్‌లోని పెద్ద ఐమ్యాక్స్ వద్ద రెండు లైట్లు, బోయవాడ చౌరస్తాలోని పెద్ద ఐమ్యాక్స్ వద్ద రెండు లైట్లు, గురుద్వారా సమీపంలోని చిన్న ఐమ్యాక్స్ వద్ద ఒక లైట్ వెలగడం లేదని తెలిపారు. పండుగల నేపథ్యంలో ఇలాంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. మరోవైపు ప్రధాన కూరగాయల మార్కెట్ ప్రాంతంలో మెయిన్ వాటర్ పైప్‌లైన్ లీకేజీ కారణంగా మార్కెట్ నుంచి గంజ్ హైస్కూల్, శాస్త్రి రోడ్ వైపు బురద పేరుకుపోయి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. బతుకమ్మ పూలు విక్రయించేందుకు గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే మహిళలు కూడా అదే ప్రాంతంలో ఇబ్బందులు పడుతూ పూలు విక్రయిస్తున్నారని తెలిపారు. బతుకమ్మ పూలను కొనుగోలు చేసేందుకు వచ్చే మహిళలు, ప్రజలు ఇబ్బందులు పడకుండా మార్కెట్ పరిసరాల్లో పారిశుధ్యం, రోడ్లు, డ్రైనేజీ, నీటి లీకేజీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. బతుకమ్మ సందర్భంగా కరీంనగర్ నగరంలోని పలు ప్రాంతాల్లో తాత్కాలిక లైటింగ్, ఇతర ఏర్పాట్లకు మున్సిపల్ కార్పొరేషన్ టెండర్ ప్రక్రియ చేపట్టినట్లు తాజా టెండర్ వివరాలు సూచిస్తున్నాయి. అయితే ఈ ఏర్పాట్లు క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో అమలయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. పండుగల సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా లైటింగ్, పారిశుధ్యం, రహదారులు, తాగునీరు తదితర మౌలిక సదుపాయాలను యుద్ధప్రాతిపదికన సరిచేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా రాజరాజేశ్వరి బుక్ డిపో సమీపంలోని శాస్త్రి రోడ్డులో లీకైన వాటర్ పైప్‌లైన్‌ను అత్యవసరంగా మరమ్మతు చేసి ఏర్పడిన బురద సమస్యను పరిష్కరించాలని కోరారు. పండుగల సమయంలో నగర ప్రజల భద్రత, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని, 66 డివిజన్లలో పనిచేయని వీధి దీపాలను గుర్తించి వెంటనే మరమ్మతులు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.

సింగరేణిలో క్రమంగా తగ్గుతున్న కార్మికుల సంఖ్య

- పదవీ విరమణలు, సాంకేతికత, నియామకాల కొరతతో తగ్గుతున్న ఉద్యోగుల సంఖ్య

(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు, కరీంనగర్) అక్టోబర్ 07



సింగరేణి పరిధిలోని ఆరు జిల్లాల్లో కార్మికుల సంఖ్య క్రమంగా తగ్గుతోంది. పదవీ విరమణలు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం పెరగడం, కొత్త నియామకాలు పరిమితంగా ఉండటం, కొత్త గనుల ఏర్పాటు లేకపోవడం వంటి కారణాలతో సంస్థలో రెగ్యులర్ ఉద్యోగుల సంఖ్య తగ్గుతున్నట్లు తెలుస్తోంది. మూడేళ్ల క్రితం సుమారు 41 వేలుగా ఉన్న కార్మికుల సంఖ్య ప్రస్తుతం 39 వేలకు చేరినట్లు సమాచారం. మరోవైపు సింగరేణిలో సుమారు 27 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. గత పదేళ్లలో సుమారు 6 వేల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేసినట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. పదవీ విరమణల ద్వారా ఖాళీలు ఏర్పడుతున్నప్పటికీ, వాటికి అనుగుణంగా కొత్త నియామకాలు జరగకపోవడంతో ఉద్యోగుల సంఖ్య క్రమంగా తగ్గుతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సింగరేణి గనుల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, యాంత్రీకరణ పెరగడం కూడా మానవ వనరుల అవసరంపై ప్రభావం చూపుతున్నట్లు కార్మిక వర్గాలు పేర్కొంటున్నాయి. సాంకేతికతతో ఉత్పత్తి సామర్థ్యం పెరుగుతున్నప్పటికీ, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కొత్త నియామకాలు చేపట్టాల్సిన అవసరం ఉందని వారు కోరుతున్నారు. సింగరేణి పరిధిలో కొత్త గనుల ఏర్పాటు, గనుల విస్తరణ, ఖాళీ పోస్టుల భర్తీ ద్వారా స్థానికంగా మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కార్మికులు, ఉద్యోగార్థులు డిమాండ్ చేస్తున్నారు. సంస్థలో ఉద్యోగుల సంఖ్య క్రమంగా తగ్గుతున్న నేపథ్యంలో భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నియామకాలపై స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలని కోరుతున్నారు.

కళ్యాణలక్ష్మి, సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ పేదలకు వరం...

ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.

(కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 7.



రాయికల్ పట్టణ పద్మశాలి సేవా సంఘం భవనంలో బుధవారం లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్రా యికల్ పట్టణ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో రాయికల్ పట్టణం, మండలానికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, సీఎం సహాయనిధి చెక్కులను జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాయికల్ పట్టణం, మండలానికి చెందిన 26 మంది ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి పథకం ద్వారా మంజూరైన రూ. 26. 03 లక్షల విలువైన చెక్కులను 101మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ. 38లక్షల40వేల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తూ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కళ్యాణలక్ష్మి పథకం, అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అత్మ చైర్మన్ కాటిపల్లి గంగారెడ్డి,ఏఎంసీ చైర్మన్ రవీందర్ రావు, ఎంపీడీవో చిరంజీవి,ఎంఆర్ఓ నాగార్జున, పీఏసీఎస్ చైర్మన్ ఏనుగుమల్ల రెడ్డి, తంగెళ్ల రమేష్, కోల శ్రీనివాస్,కౌన్సిలర్ గంగాధర్, కో-ఆప్షన్ సభ్యులు ఇర్ఫాన్, సర్పంచులు, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ కలహంతో భర్తను ఇటుకతో కొట్టి చంపిందన్న ఆరోపణలు

- గట్టుదుద్దెనపల్లిలో ఘటన.. పోలీసులకు లొంగిపోయిన భార్య

(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు, కరీంనగర్) అక్టోబర్ 07



కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం గట్టుదుద్దెనపల్లి గ్రామంలో కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ వ్యక్తి హత్యకు గురైన ఘటన కలకలం రేపింది. పోలీసుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన లితప్ప రమేష్ (43)లిను అతని భార్య ఇటుకతో కొట్టడంతో మృతి చెందినట్లు ఆరోపణలు ఉన్నాయి. సోమవారం అర్ధరాత్రి సమయంలో ఈ ఘటన జరిగినట్లు సమాచారం. పోలీసుల ప్రకారం, కుటుంబ విషయాలపై భార్యాభర్తల మధ్య వివాదం తలెత్తిన నేపథ్యంలో సుమారు రాత్రి 1 గంట సమయంలో రమేష్‌పై భార్య ఇటుకతో దాడి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. తీవ్రంగా గాయపడిన రమేష్ అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలుస్తోంది. అనంతరం ఇరుగుపొరుగు వారు రక్తపు మడుగులో పడి ఉన్న రమేష్‌ను గుర్తించినట్లు సమాచారం. రమేష్, అతని భార్యకు సుమారు 20 ఏళ్ల క్రితం వివాహం జరిగినట్లు పోలీసులు తెలిపారు. ఈ దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నట్లు వెల్లడించారు. ఘటన అనంతరం నిందితురాలిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న మహిళ పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు సమాచారం. రమేష్ తల్లిదండ్రుల ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. హత్యకు దారితీసిన కుటుంబ వివాదం ఏమిటి? ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఏమిటి? అనే అంశాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. దర్యాప్తు పూర్తయిన అనంతరం మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

గ్రామీణుల ఆరోగ్యమే ప్రాధాన్యత..

- ప్రజా ప్రభుత్వం లక్ష్యం:
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్...

(కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 7.

మల్లాపూర్ మండలం సాతారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆరోగ్య ఉప కేంద్రాన్ని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్,వెలమ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగారావు తో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి, గ్రామీణ ప్రజలకు వైద్యం అందని పరిస్థితి ఉండకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఆరోగ్య రంగంలో మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తోందన్నారు. వైద్యం కోసం ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితిని తగ్గించి, ప్రాథమిక ఆరోగ్య సేవలను గ్రామ స్థాయిలోనే అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

సాతారం గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం ప్రారంభంతో ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువయ్యాయని తెలిపారు. సాధారణ అనారోగ్య సమస్యలకు ప్రాథమిక చికిత్సతో పాటు ఆరోగ్య పరీక్షలు, వైద్య సలహాలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స చేయడం కంటే, వ్యాధిని ముందుగానే గుర్తించి నివారించడమే ప్రజారోగ్యంలో కీలకమని అన్నారు. ప్రజలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, చిన్న ఆరోగ్య సమస్యలను కూడా నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని సూచించారు. మహిళలు, గర్భిణీలు, చిన్నారులు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఆరోగ్య సేవలు సకాలంలో అందేలా వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించడంతో పాటు ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా క్షేత్రస్థాయి సిబ్బంది పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆరోగ్య మౌలిక వసతులు భవనం వరకు పరిమితం కాకుండా ప్రజలకు నిరంతర వైద్య సేవలు అందించే కేంద్రాలుగా పనిచేయాలని అన్నారు. ఉప కేంద్రంలో సిబ్బంది అందుబాటులో ఉండేలా, అవసరమైన సేవలు నిరంతరాయంగా కొనసాగించేలా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను మరింత విస్తరించేందుకు ప్రభుత్వం చర్యలు కొనసాగిస్తోందని తెలిపారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూలి సాతారం ఆరోగ్య ఉప కేంద్రం అందుబాటులోకి రావడంతో స్థానిక ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు సులభతరమయ్యాయని తెలిపారు. ప్రజలకు అవసరమైన సేవలు సకాలంలో అందేలా వైద్య సిబ్బంది విధులు నిర్వహించాలని సూచించారు. ఉప కేంద్రం పనితీరును అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, ప్రజలకు అందుతున్న వైద్య సేవల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. ఆరోగ్య కార్యక్రమాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. వెలమ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగారావు మాట్లాడుతూలి కోరుట్ల నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. మల్లాపూర్ మండలం సాతారం గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం ఏర్పాటు స్థానిక ప్రజలకు ఉపయోగకరమైన సదుపాయమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు అందుబాటులోకి రావడం వల్ల ప్రజలకు భరోసా కలుగుతుందని తెలిపారు. ప్రాథమిక వైద్యం కోసం గ్రామస్థులు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి తగ్గుతుందని, అందుబాటులో ఉన్న ఆరోగ్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి సంబంధిత శాఖల సమన్వయంతో మరిన్ని అభివృద్ధి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మెట్ పెల్లి ఆర్డీవో నరసింహారావు, డీఎం అండ్ హెచ్ఓ సుజాత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దినేష్, మండల తహసీల్దార్, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

వరుస విమాన ప్రమాదాలు.. వణుకుతున్న ప్రయాణికులు

- ఫ్లైదుబాయ్‌లో కాక్‌పిట్ కలకలం
- నైజీరియాలో ఘోర ప్రమాదం
- బ్రిటన్ విమానం 27 వేల అడుగుల అకస్మాత్తు పతనం

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్)



ఆకాశ ప్రయాణం అంటేనే భద్రతకు ప్రతీకగా భావించే రోజుల్లో.. వరుసగా చోటుచేసుకుంటున్న విమాన ఘటనలు ప్రయాణికుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. ఇటీవల ఫ్లై దుబాయ్ విమానంలో కాక్‌పిట్‌లో జరిగిన తీవ్ర ఘర్షణ. నైజీరియాలో సైనిక విమానం కూలి ప్రాణనష్టం. తాజాగా లండన్ నుంచి చికాగో వెళ్తున్న బ్రిటిష్ ఎయిర్‌వేస్ విమానం భారీగా కిందికి దిగుతూ అత్యవసర పరిస్థితిని ప్రకటించడం. ఈ మూడు ఘటనలు విమాన భద్రతపై మరోసారి చర్చకు తెరతీశాయి. అయితే ఈ మూడు ఘటనలను ఒకే కోణంలో చూడటం సరికాదని నిపుణుల అభిప్రాయం. ఇప్పటివరకు అందుబాటులో ఉన్న అధికారిక సమాచారం ప్రకారం, మూడు ఘటనల మధ్య ప్రత్యక్ష సంబంధం ఉన్నట్లు ఎలాంటి ఆధారాలు లేవు.

ఫ్లై దుబాయ్‌లో ఏం జరిగింది?

సెప్టెంబర్ 30న దుబాయ్ నుంచి టెల్ అవీవ్‌కు వెళ్తున్న ఫ్లైదుబాయ్ ఎఫ్ జెడ్ 1073 విమానంలో కాక్‌పిట్‌లోనే పైలట్ల మధ్య తీవ్ర ఘర్షణ చోటుచేసుకుంది. సహ పైలట్ కెప్టెన్‌పై దాడి చేయడంతో విమానం ఒక్కసారిగా భారీగా కిందికి దిగింది. 182 మంది ప్రయాణికులు ఉన్న విమానం ప్రమాదకర పరిస్థితుల్లోకి వెళ్లగా, కెప్టెన్ గాయపడినప్పటికీ కాక్‌పిట్ తలుపు తెరవగలిగాడు. ప్రయాణికులు, విమాన సిబ్బంది జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. చివరకు విమానం సౌదీ అరేబియాలోని టబుక్‌లో సురక్షితంగా దిగింది. ఈ ఘటనలో ఉగ్రవాద ఉద్దేశం ఉందా? ముందస్తు ప్రణాళిక ఉందా? అన్న అంశాలపై దర్యాప్తు కొనసాగుతోంది. యూఏఈ ప్రాసిక్యూషన్ అధికారులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని, ఊహాగానాలను నమ్మవద్దని స్పష్టం చేశారు.

నైజీరియాలో విషాదం

అక్టోబర్ 5న నైజీరియాలోని ఒండో రాష్ట్రంలో నైజీరియా వైమానిక దళానికి చెందిన ఏటిఆర్ 42 విమానం కూలిపోయింది. విమానం సాధారణ మిషన్‌లో భాగంగా ప్రయాణిస్తుండగా రాడార్ నుంచి సంబంధాలు తెగిపోయాయి. అనంతరం ఇగ్బోకొడా ప్రాంతంలో విమాన శకలాలు గుర్తించారు. తాజా అధికారిక సమాచారం ప్రకారం విమానంలో 20 మంది ప్రయాణికులు, ఐదుగురు సిబ్బంది---ఉన్నారు; ఎవరూ ప్రాణాలతో బయటపడలేదు. విమాన ప్రమాదానికి అసలు కారణం ఇంకా తేలలేదు. అధ్యక్షుడు బోలా టినుబు మూడు రోజుల జాతీయ సంతాపాన్ని ప్రకటించి, ప్రమాదానికి కారణాలను సమగ్రంగా దర్యాప్తు చేయాలని ఆదేశించారు.

బ్రిటన్‌లో 27 వేల అడుగుల పతనం

తాజాగా లండన్ హీత్రూ నుంచి చికాగో వెళ్తున్న బ్రిటిష్ ఎయిర్‌వేస్ విమానం మరోసారి ప్రయాణికులను ఉలిక్కిపడేలా చేసింది. బోయింగ్ 777 విమానం సుమారు 36 వేల అడుగుల ఎత్తులో ప్రయాణిస్తుండగా కొన్ని నిమిషాల్లోనే సుమారు 27 వేల అడుగులు వేగంగా కిందికి దిగింది. విమానం అత్యవసర పరిస్థితిని ప్రకటించి, తిరిగి లండన్ వైపు మళ్లింది. విమానంలో ఆక్సిజన్ మాస్కులు కూడా అందుబాటులోకి వచ్చినట్లు సమాచారం. అయితే పైలట్ల చాకచక్యంతో విమానం సురక్షితంగా హీత్రూ విమానాశ్రయానికి చేరుకుంది. బ్రిటిష్ ఎయిర్‌వేస్ మాత్రం దీనికి "టెక్నికల్ ఇష్యూ" కారణమని తెలిపింది. అసలు సాంకేతిక లోపం ఏమిటన్నది ఇంకా దర్యాప్తులో ఉంది.

మూడు ఘటనలు. ప్రాథమిక సమాచారం ఫ్లైదుబాయ్ కాక్‌పిట్‌లో ఘర్షణ మానవ జోక్యం.నైజీరియా విమానం కూలింది కారణం ఇంకా తెలియదు; దర్యాప్తు కొనసాగుతోంది బ్రిటిష్ ఎయిర్‌వేస్ 27 వేల అడుగుల వేగవంతమైన దిగజారడం టెక్నికల్ ఇష్యూ, ఇలా వరుస ఘటనలు వార్తల్లో కనిపించడంతో ప్రయాణికుల్లో భయం పెరగడం సహజమే. అయితే ఈ మూడు ఘటనలను కలిపి విమాన ప్రయాణాలు అసురక్షితంగా మారాయని తేల్చడం తొందరపాటు నిర్ణయం. ఒకటి కాక్‌పిట్‌లో జరిగిన అసాధారణ మానవ ఘటన, రెండోది సైనిక విమాన ప్రమాదం, మూడోది సాంకేతిక అత్యవసర పరిస్థితి. విమాన ప్రమాదాలు, తీవ్రమైన ఘటనల తర్వాత వాటి కారణాలను తెలుసుకోవడానికి ప్రత్యేక భద్రతా దర్యాప్తులు నిర్వహిస్తారు. బ్రిటన్‌లో ఇలాంటి ఘటనలను ఎయిర్ ఆక్సిడెంట్స్ ఇన్వెస్టిగేషన్ బ్రాంచ్ (ఏఏఐబి) దర్యాప్తు చేస్తుంది. ఆకాశంలో జరిగిన మూడు వరుస ఘటనలు ప్రయాణికులను కలవరపెట్టినా. ఇప్పటివరకు వెలుగులోకి వచ్చిన ఆధారాలు ఇవి ఒకే సమస్యకు సంకేతాలని చెప్పడం లేదు. దర్యాప్తులు పూర్తయిన తర్వాతే అసలు కారణాలు స్పష్టమవుతాయి. అప్పటివరకు అధికారిక సమాచారాన్నే ఆధారంగా చేసుకోవాలని విమానయాన సంస్థలు, అధికారులు సూచిస్తున్నారు.

ఫంకీ ఫ్యాషన్ వరల్డ్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్

నర్సంపేట అక్టోబర్ 7 ప్రజా తీర్పు ప్రతినిధి



నర్సంపేట మున్సిపల్ పరిధిలోని ద్వారకపేట రోడ్డు రాజారాం హాస్పిటల్ ముందు ప్రోపరేటర్లు ఎలకంటి రాజు, ఎలకంటి వినయ్, ఎలకంటి చరణ్ నూతనంగా ఏర్పాటు చేసుకున్న ఫంకీ ఫ్యాషన్ వరల్డ్ షాపు నూతన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరై ఫంకీ ఫ్యాషన్ వరల్డ్ షాపును ప్రారంభించిన నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్

ఈ సందర్భంగా ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీ పెండె శ్రీలక్ష్మీరామానంద్ దంపతులను వారి తోపాటు విచ్చేసిన కౌన్సిలర్లను శాలువాలతో సత్కరించిన ఫంకీ ఫ్యాషన్ వరల్డ్ యాజమాన్యం..

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ముత్తినేని వెంకన్న, మాదాసి రవి, సలావుద్దీన్ అయూబ్ ఖాన్, భూక్య మాతృ రాథోడ్, తదితరులు పాల్గొన్నారు..



బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్...

కురవి అక్టోబర్ 07(ప్రజా తీర్పు విలేఖరి)

డోర్నకల్ నియోజకవర్గం కురవి మండలం గుండ్రాతిమడుగు గ్రామంలో మాజీ మంత్రి,బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యవతి రాథోడ్ బుధవారం నాడు పర్యటించి అనారోగ్యంతో ఉన్నవారిని,మరియు మృతుల కుటుంబాలను పరామర్శించారు.అదే గ్రామానికి చెందిన ఎండీ రషీదా గౌస్ ఇటీవల ప్రమాదానికి గురై చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా,వారి నివాసానికి చేరుకోని సత్యవతి రాథోడ్ వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.అలాగే కోటపాటి వెంకన్న ఇటీవల మృతి చెందడంతో వారి నివాసానికి కూడా వెళ్లి సత్యవతి రాథోడ్ వెంకన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఎస్.కె. అలీమా రంజాన్ ఇటీవల శస్త్రచికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా, వారి నివాసానికి వెళ్లి సత్యవతి రాథోడ్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కురవి మండల బీఆర్ఎస్ నాయకులు ఐలి నరహరి గౌడ్,బొడ శ్రీను నాయక్,మాజీ కౌన్సిలర్ వెన్నమల్ల అజయ్,ఎస్.కె. రంజాన్, బస్వ శ్రీనివాస్, చిరబోయిన బిక్షం, ఎండీ గౌస్, కారం సందీప్, పోలోజి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



సింగరేణి ఏరియా ఆసుపత్రిలో స్వచ్ఛతా ప్రత్యేక కార్యక్రమం -- 6

(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు ఇల్లందు) అక్టోబర్ 07

సింగరేణి ఏరియా లోని సింగరేణి ఆసుపత్రిలో స్వచ్ఛతా ప్రత్యేక కార్యక్రమం--6ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్.ఓ. టు జీఎం శ్రీ జాకీర్ హుస్సేన్ గారు, డీజీఎం (పర్సనల్) అజ్మీర తుకారాం హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆసుపత్రిలో ఉపయోగించిన మందుల ఖాళీ కవర్లు, సీసాలు తదితర వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, వాటిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చెత్త బుట్టల్లో వేయాలని తెలిపారు. ఆసుపత్రి పరిసరాల్లో పరిశుభ్రతను నిరంతరం పాటించాలని, స్వచ్ఛత ప్రతి ఒక్కరి జీవితంలో భాగంగా మారాలని పేర్కొన్నారు. పరిశుభ్రమైన వాతావరణం ఆరోగ్యకరమైన జీవనానికి ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ తమ పరిసరాల పరిశుభ్రతకు బాధ్యత వహించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి పర్యావరణ అధికారి నరసింహారావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో డీవైఎం డా,, శారదాదేవి, డా,, మురళీమోహన్, ఆసుపత్రి సిబ్బంది, క్లర్క్ ఉద్యోగులు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు తదితరులు పాల్గొని ఆసుపత్రి పరిసరాలను శుభ్రం చేశారు.



హెడ్ కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ గా పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న ఉద్యోగికి ఘనసత్కారం

(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 7

2009 బ్యాచ్ కు చెందిన హెడ్ కానిస్టేబుల్ ఎస్, స్వప్న మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి 1 టౌన్ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వర్తిస్తూ, ఏఎస్ఐ గా పదోన్నతి పొందారు. పదోన్నతి అనంతరం ఆమె తాండూర్ పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి 1 టౌన్ పోలీస్ స్టేషన్ లో ఎస్ హెచ్ ఓ, కే . శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా స్వప్న ని శాలువా, పూలమాలతో సత్కరించి, వారి సేవలను కొనియాడుతూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ ఘనంగా వీడ్కోలు పలికారు. సిబ్బంది అందరూ తమ ఉద్యోగ జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ హెచ్ ఓ, కే . శ్రీనివాసరావు, ఎస్సై డి .రామకృష్ణ రావు, ఏఎస్ఐ,లు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



విలేఖరి సోపాన్ గురూజీ కుటుంబానికి పరామర్శ

మద్నూర్/ అక్టోబర్ 07 (ప్రజాతీర్పు)

మద్నూర్ మండలం హిందీ మిలాప్ విలేఖరి సోపాన్ గురూజీ సతీమణి ఇటీవల మృతి చెందిన విషయం విధితమే. విషయం తెలుసుకున్న జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హనుమంతు షిండే బుధవారం విలేఖరి కుటుంబాన్ని పరామర్శించారు. సోపాన్ సతీమణి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆమె మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ఆమె చిత్రపటానికి పూలు మాల వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో మద్నూర్ మండల బిఆర్ఎస్ నాయకులు బన్సీ పటేల్, కృష్ణ పటేల్, కంచన్వార్ హనుమాన్లు, శంకర్, తదితరులు ఉన్నారు.

ఓట్, సీట్ చోరీ పేటెంట్స్ కాంగ్రెస్

- జాఝునేశ్ కుమార్ తప్పు చేస్తే కోర్టులో తేల్చుకోండి
- కేసీఆర్ భూముల వివాదం కాంగ్రెస్ ఆడుతున్న డ్రామా
- బీఆర్ఎస్ అవినీతిపై చర్యలు తీసుకునే దమ్ము కాంగ్రెస్ కు లేదు
- కేంద్ర మంత్రి బండి సంజయ్

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్ అక్టోబర్ 07)



ఓట్ చోరీ, సీట్ చోరీ పేటెంట్ రైట్స్ కాంగ్రెస్ కే ఉన్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. దేశంలో మొట్టమొదటి ఓట్, సీట్ చోరీకి పాల్పడిన ఏకైక పార్టీ కాంగ్రెస్సేనని చెప్పారు. 1946లో మధ్యంతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని బ్రిటీష్ పాలకులు కాంగ్రెస్ కోరిన సమయంలో దేశంలోని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలన్నీ తొలి ప్రధాని అభ్యర్థిగా పటేల్ పేరు ప్రతిపాదిస్తూ ఓట్లేస్తే.... ఒక్క పీసీసీ మద్దతు కూడా నెహ్రూను ప్రధాని చేసిన ఘనత కాంగ్రెస్ దేనని ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీకి ఓట్, సీట్ చోరీకి పాల్పడాల్సిన కర్మ లేనేలేదన్నారు. ఆయనకు కుటంబమే లేదని, బ్యాంకు బ్యాలెన్స్, బినామీ ఆస్తులు, వారసత్వ రాజకీయాలు అవసరమే లేదన్నారు. ప్రధాని పదవి నుండి దిగిపోయిన వెంటనే జబ్బుకు సంచి తగిలించుకుని సామాన్యుడిలా ప్రజా సేవలో తరించే మహనీయుడు మోదీ అని అభివర్ణించారు. మోదీ 25 ఏళ్ల ప్రజా సేవను పురస్కరించుకుని బీజేపీ కరీంనగర్ జిల్లా పార్టీ ఆధ్వర్యంలో గీతాభవన్ చౌరస్తా నుండి హౌజింగ్ బోర్డు కాలనీ పడవ చౌరస్తా వరకు 'సేవా జ్యోతి' ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప సభకు భారీ ఎత్తున కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ వర్చువల్ గా ప్రసగించి కార్యకర్తలను ఉత్తేజ పరిచారు. ఈ కార్యక్రమం అనంతరం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారి శాంతి కుమార్, జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం, మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్లతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు.దేశం కోసం, ప్రజల కోసం 25 ఏళ్ల ప్రజా సేవను గుర్తుగా సేవా జ్యోతి నిర్వహించాం. మోదీ దేశానికి చిరకాలం సేవలందించాలని ప్రజలంతా కోరుకుంటున్నారు. ప్రతి పేదింట్లో వెలుగులు నింపడం ద్వారా దేశాభివృద్ధి సాధించేలా మోదీ శ్రమిస్తున్నారు. 2047 వికసిత్ భారత్ లక్ష్యంగా మోదీ నిర్విరామంగా పనిచేస్తున్నారు. కాంగ్రెస్ సహా కొన్ని రాజకీయ మాటలు విని మోసపోయిన యువకులకు నా విజ్ఞప్తి. మోదీ రాజకీయ నేపథ్యం, చరిత్ర, ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకోండి. మోదీ లేని భారత్ ను ఊహించలేం. స్వార్థం వీడి దేశం కోసం ఆలోచించండి. 2014కు ముందు,నేడు భారత్ ఏ విధంగా అభివృద్ధి చెందుతుందో ఆత్మ విమర్శ చేసుకోండి అన్నారు. మోదీకి సొంత కుటుంబం లేదు... దేశ ప్రజలే ఆయన కుటుంబం. ఆయనకు డబ్బులు, బినామీ ప్రాపర్టీలు అవసరమే లేదు. దేశ సేవే ఆయన లక్ష్యం. ప్రధాని పదవి నుండి దిగిపోయినా జబ్బుకు సంచి వేసుకుని ప్రజాసేవలో తరించే మహనీయుడు మోదీ. మోదీకి ఆయురారోగ్యాలు అందించాలని సేవా జ్యోతి నిర్వహించాం.ఎన్నికల కమిషన్ రాజ్యాంగ బద్దంగా ఏర్పడిన సంస్థ. ఈసీ బీజేపీ జేబు సంస్థ కానేకాదు. ప్రజలంతా విచక్షణతో ఓట్లు వేస్తున్నారు కాబట్టే ప్రజాస్వామ్యం ఫరిఢవిల్లుతోంది. రాజ్యాంగ సంస్థను బదనాం చేస్తే ప్రజాస్వామ్య వ్యవస్థకే పెను ప్రమాదం.

జాఝునేశ్ కుమార్ అంశం కోర్టులో తేల్చుకోండి

రాజ్యాంగ సంస్థపై దాడి దుర్మార్గం. రాహుల్ గాంధీ ఈసీని ఎప్పుడైనా కలువొచ్చు. ఈసీ అపాయిట్ మెంట్ ఎందుకు తీసుకోలేదు? వందల మందితో దాడికి వెళితే అడ్డుకోక ఏం చేస్తారు?.అని ప్రశ్నించారు. అర్హుడైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే కాదు, అనర్హులను ఓట్ల జాబితా నుండి తొలగించడమే సర్ లక్ష్యం. చనిపోయిన పీవీ నర్సింహారావు పేరు మొన్నటిదాకా ఓటర్ల జాబితాలో ఉంది. సర్ తో ఆ ఓటును తొలగించారు... అది కూడా తప్పేనా?.అని పేర్కొన్నారు.2.8 కోట్ల మంది చనిపోయారు. ఆ ఓట్లన్నీ తీసేయాలని కాంగ్రెస్సే చెప్పింది. తెలంగాణలోనే 70 లక్షల దొంగ ఓట్లున్నాయని అభిషేక్ సింఘ్వీ చెప్పారు కదా. మధ్యప్రదేశ్‌లో 60 లక్షల దొంగ ఓట్లున్నాయి. రాజస్థాన్‌లో 45 లక్షల డూప్లికేట్ ఓట్లున్నాయని సచిన్ పైలట్ చెప్పారు కదా?. కేరళంలో సర్ ప్రక్రియ పకడ్బందీగా అమలు చేయడంవల్లే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని రమేశ్ చెన్నితల ప్రకటించారు కదా?. తెలంగాణలో 2014కు ముందు లక్షలాది మంది రోహింగ్యాలు, పాకిస్తాన్, బంగ్లాదేశ్ అక్రమ చొరబాటుదారులున్నారు. ఒక్క మహేశ్వరం నియోజకవర్గంలోనే 30 వేలకుపైగా రోహింగ్యాల ఓట్లున్నాయి. ఎన్నికల సంఘానికి, బీజేపీకి ఏం సంబంధం? సీఈసీ తప్పు చేస్తే సుప్రీంకోర్టులో తేల్చుకోండి. మీ స్వార్థం కోసం రాజ్యాంగ సంస్థలపై బురద చల్లుతారా?. మరి ఆ ఓట్లన్నీ తొలగించాలా? వద్దా?. కేసీఆర్ భూ వివాదాలపై చర్యలు కాంగ్రెస్ ఆడుతున్న డ్రామా. చర్యలు తీసుకోవాలనే సోయి కాంగ్రెస్ కు లేనేలేదు. బీఆర్ఎస్ అవినీతిపై చర్యలు తీసుకునే దమ్ము కాంగ్రెస్ లేదు. కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలపై పోరాడే దమ్ము బీఆర్ఎస్ కు లేదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందాలున్నాయి. నాకు బీజేపీ ఎన్నో పదవులిచ్చింది. ఎన్నో అవకాశాలిచ్చింది. పదవుల కోసం పాకులాడే వ్యక్తి కాను. పార్టీ ఏ బాధ్యత ఇచ్చినా శిరసావహిస్తా. కార్యకర్తగా పార్టీ కోసం చేస్తా అని సంజయ్ ప్రకటించారు.



సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

– టేకులపల్లి ఎస్సై తిరుపతి

(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు టేకులపల్లి) అక్టోబర్ 07

సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని టేకులపల్లి ఎస్సై తిరుపతి సూచించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు, టేకులపల్లి సీఐ బత్తుల సత్యనారాయణ సూచనలతో బుధవారం మహాత్మ జ్యోతిబాపూలే బిసి గురుకులం,టేకులపల్లి లో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై తిరుపతి మాట్లాడుతూ.. ప్రస్తుతం సెల్‌ఫోన్ వినియోగం పెరగడంతో సైబర్ మోసాలు కూడా పెరుగుతున్నాయని తెలిపారు. బ్యాంకు అధికారి పేరుతో ఫోన్ చేసి ఓటీపీ అడగడం, లాటరీ వచ్చిందని నమ్మించడం, ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పడం, క్యూఆర్ కోడ్ పంపించి డబ్బులు తీసుకోవడం, వాట్సాప్‌లో పరిచయమై అత్యవసరంగా డబ్బులు పంపాలని కోరడం వంటి మోసాలకు ప్రజలు గురవుతున్నారని వివరించారు. అప్రమత్తత ఉంటే సైబర్ మోసాలను అడ్డుకోవచ్చు" అని ఎస్సై సూచించారు. తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే వెంటనే నమ్మకుండా కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు లేదా పోలీసుల సలహా తీసుకోవాలని తెలిపారు. బ్యాంకు వివరాలు, ఏటీఎం నంబర్, ఓటీపీ, పాస్‌వర్డ్, ఆధార్ వంటి వ్యక్తిగత వివరాలను ఎవరికీ చెప్పకూడదన్నారు.తెలియని లింకులు, క్యూఆర్ కోడ్‌లను ఉపయోగించవద్దని సూచించారు.సైబర్ మోసానికి గురైతే సిగ్గుపడకుండా, భయపడకుండా వెంటనే 1930కు ఫోన్ చేయాలని, సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని తెలిపారు. ముఖ్యంగా గ్రామాల్లో చదువు రాని ప్రజలకు సైబర్ నేరాలపై సులభమైన భాషలో వివరించి, ఫోన్‌లో వచ్చే అనుమానాస్పద కాల్స్‌ను నమ్మవద్దని కుటుంబ సభ్యులు, యువత అవగాహన కల్పించాలని సూచించారు.విద్యార్థులు తాము తెలుసుకున్న విషయాలను తల్లిదండ్రులు, బంధువులు, గ్రామంలోని పెద్దలకు తెలియజేసి వారిని కూడా సైబర్ మోసాల నుంచి అప్రమత్తం చేయాలని ఎస్సై కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రవీందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ఇల్లందు మండలం ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

- త్వరలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై కార్యకర్తలకు ఎమ్మెల్యే కనకయ్య దిశా నిర్దేశం

(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు ఇల్లందు) అక్టోబర్ 07

కాంగ్రెస్ పార్టీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించిన మన నాయకుడు స్వర్గీయ రాంరెడ్డి వెంకట రెడ్డి దామన్న కుమారుడు సర్వోత్తమ్ రెడ్డి గెలిపించాల్సిన బాధ్యత మనపై చాలా ఉంది-ఎమ్మెల్యే కనకయ్య ఆది నుండి అంతం వరకు కూడా కాంగ్రెస్ పార్టీలోనే ఉండి కాంగ్రెస్ పార్టీకి సేవ చేసి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కాపాడుకున్న కుటుంబానికి కాంగ్రెస్ శ్రేణులంతా అండగా నిలబడి సర్వోత్తమ్ రెడ్డి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా గెలిపించాలి.కాంగ్రెస్ శ్రేణులు ఇల్లందు మండలంలో ప్రతి గ్రామంలో గ్రాడ్యుయేట్ పూర్తయిన యువత వద్దకు వెళ్లాలి వారి ఓటు హక్కును నమోదు చేయించాలి గతంలో ఓటు వేసిన వారిని మరల రెన్యువల్ చేసుకోవాలని గుర్తు చేయాలి..అన్ని పార్టీల వారు ఎమ్మెల్సీ ఎలక్షన్స్ దగ్గర పడుతున్న తరుణంలో ఫ్రీగా ఓటు నమోదు చేయిస్తామని బయట చెప్పుకుంటున్నారు..కానీ కాంగ్రెస్ పార్టీ ప్రతి అర్హుడైన పేదవాడికి ప్రతి కుటుంబానికి సన్నబియ్యం,స్మార్ట్ రేషన్ కార్డు,ఉచిత విద్యుత్, ఉచిత బస్సు,స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు,ఇందిరమ్మ ఇల్లు వంటి అన్ని పథకాలను ఉచితంగానే ఇస్తుంది అది మనకి వారికి తేడా. యువతకి ప్రజా ప్రభుత్వ ఏర్పడిన తర్వాత 70 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత ఒక కాంగ్రెస్ పార్టీకే సొంతం త్వరలో మరలా ఉద్యోగాలు ఇవ్వబోతున్నాం కొన్నిటికి నోటిఫికేషన్లు ఇచ్చాం.త్వరలో రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేయబోతున్నాం. బిఆర్ఎస్,బిజెపి పార్టీల వారు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్లు కేవలం ఉచితంగానే ఇస్తారు తప్ప వారి గత బిఆర్ఎస్ పది ఏళ్ళ పాలన,బిజెపి గత 15 ఏళ్ల పాలనలో ప్రజలకు ఉచితంగా ఇచ్చింది ఏమీ లేదు,సంక్షేమ అభివృద్ధి లేదు. ఇల్లందు మండలంలో ప్రతి గ్రామంలో కార్యకర్తలు అందరూ గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన యువత వద్దకు వెళ్లాలి,వారికి ఓటు హక్కు నమోదు చేయించాలి, గతంలో ఓటు వేసిన వారివి రెన్యూవల్ చేయించాలి,మన క్యాంప్ కార్యాలయంలో ఉచితంగానే గ్రాడ్యుయేట్ పూర్తయిన యువత అందరికి కూడా ఓట్లు నమోదు చేస్తాం.సర్వోత్తమ్ రెడ్డి గెలుపు యువత ఉద్యోగానికి, ఆర్థికంగా బలోపేతానికి మలుపు అని కార్యకర్తలు అందరు యువతలోనికి బలంగా తీసుకు వెళ్ళాలి.

కరెంటు కోతలపై రైతుల ఆందోళన

12 గంటల విద్యుత్ సరఫరా చేయాలని బీజేపీ ధర్నా

జుక్కల్, అక్టోబర్ 07 (ప్రజా తీర్పు)

వ్యవసాయానికి విధిస్తున్న విద్యుత్ కోతలను ఎత్తివేసి, రైతులకు 12 గంటల విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ బిచ్కుందలో రైతులు ఆందోళన చేపట్టారు. బీజేపీ బిచ్కుంద మండల అధ్యక్షుడు శెట్పల్లి విష్ణు ఆధ్వర్యంలో బుధవారం సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. రైతులు రహదారిపై బైఠాయించి నిరసన తెలపడంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. సంబంధిత ఏఈతో ఫోన్‌లో మాట్లాడించి విద్యుత్ సరఫరాపై స్పష్టత తీసుకున్నారు. రైతులకు 12 గంటల విద్యుత్ సరఫరా చేస్తామని ఏఈ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. పంటలకు అవసరమైన సమయంలో విద్యుత్ అందక ఇబ్బందులు



ఎదుర్కొంటున్నామని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 12 గంటల విద్యుత్‌ను సక్రమంగా సరఫరా చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిచ్కుంద మండల రైతన్నలు మరియు బిజెపి నాయకులు పాల్గొనడం జరిగింది. ధన్నూర్ విట్టల్, పుల్లేన్ విట్టల్, భోగం కపిల్, దౌల్తాపూర్ పండ్రి హన్మంత్రావ్, గంగాధర్ యదు గొండ, విట్టల్, మొగులు గొండ, మలేష్, యోగిష్, బిజెపి నాయకులు మల్లుదేశాయ్, గణపతి, పీరాజి పాలొగొన్నారు.

ప్రజల అభివృద్ధికి అందరి సమన్వయంతో కృషి

- రాజకీయాలకు అతీతంగా కలిసి రావాలి
- రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద

(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 7



ప్రజా సంక్షేమం, గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలందరూ రాజకీయాలకు అతీతంగా సహకరించాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లాలోని మందమర్రి మండలం వెంకటాపూర్ గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి ఎస్. ఈ. బానోత్ రాజన్న, మండల తహసిల్దార్ సతీష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రికి మాట్లాడుతూ గ్రామంలో విద్యుత్ సదుపాయాల విస్తరణ, రహదారుల అభివృద్ధి, పేదలకు సంక్షేమ పథకాల అమలు తదితర కార్యక్రమాలను సమన్వయంతో ముందుకు తీసుకు వెళ్ళవలసిన అవసరం ఉందని తెలిపారు. గ్రామంలో 33 కె.వి. విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు ఎంతో ముఖ్యమైన అభివృద్ధి కార్యక్రమమని, సబ్‌స్టేషన్ ఏర్పాటుకు భూమి కేటాయింపు విషయంలో కొందరు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారని, కొందరు గ్రామస్తులు భూమి విషయమై తమను కలిసి విజ్ఞప్తి చేశారని, గ్రామ ప్రజల భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని అందరి సహకారంతో సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. భవిష్యత్‌లో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను ముందుగానే అంచనా వేసి సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నామని, ఈ క్రమంలో సుమారు 3 కోట్ల రూపాయల వ్యయంతో సబ్ స్టేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అర్హులైన పేద కుటుంబాలకు ఉచిత విద్యుత్ కనెక్షన్లు అందించడంతో పాటు ఉచిత విద్యుత్ పథకాల ద్వారా పేదలపై ఆర్థిక భారం తగ్గిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు పక్కా ఇళ్లు నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని,. గ్రామంలో 32 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇండ్లు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మంజూరైన ఇళ్ల నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారులను గుర్తించి, ప్రభుత్వ సహకారంతో ఇండ్ల నిర్మాణం పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. పేద ప్రజలకు సామాజిక భద్రత కల్పించడంలో భాగంగా గ్రామానికి 38 పెన్షన్లు మంజూరయ్యాయని, అర్హులైన 38 మంది లబ్ధిదారులకు పెన్షన్లు అందనున్నాయని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదలకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు తదితర సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. పిల్లలకు నాణ్యమైన విద్య అందించడం ద్వారా వారు భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదిగి మంచి ఉద్యోగాలు పొందే అవకాశం ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలలో 10 వేల మంది ఉపాధ్యాయులను నియమించడం జరిగిందని, విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో సుమారు 100 కోట్ల రూపాయల వ్యయంతో ప్రత్యేక పాఠశాల ఏర్పాటు కానుందని, సిబిఎస్ఈ/రెసిడెన్షియల్ విద్యా సదుపాయాలతో సుమారు 2 వేల 500 మంది విద్యార్థులకు వసతితో కూడిన విద్యా సంస్థ ఏర్పాటు చేసేందుకు చర్యలు కొనసాగుతున్నాయని, ఈ అవకాశాలను స్థానిక విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు 10 లక్షల రూపాయల వరకు కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్య సదుపాయం అందించడం జరుగుతుందని, చికిత్స ఖర్చులు పెరిగిన సందర్భాలలో పేదలపై భారం పడకుండా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. ప్రజలు చిన్నచిన్న వైద్య అవసరాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లవలసిన పరిస్థితి లేకుండా స్థానికంగానే మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గ్రామాలలో రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని, ఎం.ఎల్.ఎ. కాలనీ నుండి ఆర్‌కె-5 వరకు సుమారు 4.7 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి 4.85 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని, రాబోయే రోజులలో గ్రామంలోని అన్ని ప్రాంతాలలో అవసరమైన రహదారులను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాలలో రాత్రివేళ ప్రజలకు మెరుగైన వెలుతురు, భద్రత కల్పించేందుకు హైమాస్ లైట్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అవసరమైన ప్రాంతాలను గుర్తించి దశలవారీగా హైమాస్ లైట్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. యువతకు స్థానికంగా మాత్రమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. డ్రైవింగ్ తదితర నైపుణ్యాలు కలిగిన యువత కొంతకాలం అనుభవం సంపాదించడంతో పాటు విదేశీ భాషలను నేర్చుకుంటే మంచి ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని, జర్మన్ భాషలో శిక్షణ అందించి, జర్మనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించే కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. ఇప్పటికే సుమారు 70 మంది యువతకు జర్మన్ భాషలో శిక్షణ కొనసాగుతోందని, పలువురు 4 నెలలుగా శిక్షణ పొందుతున్నారని, మరో 3, 4 నెలలలో శిక్షణ పూర్తి చేసిన వారికి జర్మనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నస్పూర్ మండల కేంద్రంలో జరిగిన రహదారి ప్రమాదంలో మృతి చెందిన వెంకటాపూర్ గ్రామస్థుల మృతికి సంతాపంగా మంత్రి, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు రెండు నిమిషాలు మౌనం పాటించి మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మందమర్రి మున్సిపల్ పరిధిలోని 24 వార్డులకు సంబంధించి సుమారు 15 కోట్ల రూపాయల యు.ఐ.డి.ఎఫ్. నిధులతో 14వ వార్డులో అభివృద్ధి పనులకు మున్సిపల్ కమిషనర్ రాయలింగు తో కలిసి శంకుస్థాపన చేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను దశల వారీగా కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సుమారు 40 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని తెలిపారు. పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు అమృత్ పథకం ద్వారా ఇంటింటికీ నల్లా కనెక్షన్లు అందించే కార్యక్రమం కొనసాగుతుందని, పట్టణంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచేందుకు సి.సి. మురుగు కాలువల నిర్మాణానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మందమర్రి పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, త్రాగునీరు, డ్రైనేజీ సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



టీఎస్ఐఐసీ కాలనీలో ఘనంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం

కుత్బుల్లాపూర్,అక్టోబర్ 7,ప్రజా తీర్పు

సూరారం డివిజన్ పరిధిలోని టీఎస్ఐఐసీ కాలనీలో మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ మరియు డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు అవగాహన, ఎన్రోల్మెంట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద హాజరై, అర్హులైన పట్టభద్రులు తప్పనిసరిగా ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచిస్తూ కార్యక్రమానికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టభద్రులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, అర్హత కలిగిన ప్రతి గ్రాడ్యుయేట్ తప్పనిసరిగా ఫారం--18 ద్వారా తమ పేరును నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో పట్టభద్రుల ఓటు ఎంతో కీలకమని, ప్రతి అర్హుడికి ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సిద్దిక్, మహిళా అధ్యక్షురాలు హేమ లతా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి బసిరుద్దీన్ , ఫిరోజ్ గ చెక్క సురేష్ దొడ్ల శ్రీనివాస్ , లక్ష్మీనారాయణ , సురేష్ చంద్రశేఖర్ రెడ్డి సుధాకర్ రెడ్డి సాయిబాబా రోషన్ లావణ్య షైనాజ్ బేగం నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులు మరియు కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్‌కు స్థల పరిశీలన.

(బుగ్గ కృష్ణమూర్తి శర్మ, ఎల్లారెడ్డి పేట ప్రజాతీర్పు) అక్టోబర్ 7



రాజన్న సిరిసిల్ల జిల్లాకు మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు ఎల్లారెడ్డిపేట మండలం పదిర గ్రామ శివారులో అధికారులు బుధవారం స్థల పరిశీలన చేపట్టారు. కామారెడ్డి--సిరిసిల్ల ప్రధాన రహదారి పక్కన శ్రీ పెద్దమ్మ గుడి సమీపంలోని ఊరగుట్ట ప్రాంతంలో సర్వే నంబర్ 417లోని స్థలాన్ని పరిశీలించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల జిల్లాకు పాఠశాల నిర్మాణానికి రూ.200 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో స్థల ఎంపిక ప్రక్రియ కొనసాగుతోంది.



చిన్నారులు, గర్భిణులు, బాలింతల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) అక్టోబర్ 7

పోషకాహారంతోనే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని స్టార్ బ్లాంకెట్ హాల్‌లో తొమ్మిదో పోషణ మాసం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి కుటుంబంలో పోషకాహార ప్రాధాన్యతపై అవగాహన కల్పించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని గుర్తించి సకాలంలో అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాధి, వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, సిడిపిఓ సుబ్బలక్ష్మి, కౌన్సిలర్లు జహీర్, తాహెర్, అంజలి, వీరమ్మ, నాగమ్మ, కళావతి, జ్యోతి, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

సీఈసీ ఎంపిక చట్టంపై భిన్న తీర్పులను ఉపసంహరించుకోవాలి

ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ), ఎన్నికల కమిషనర్ల(ఈసీ) నియామకానికి సంబంధించిన 2023 చట్టంపై వచ్చిన సవాళ్లను విస్తృత ధర్మాసనానికి నివేదించాలా వద్దా అనే విషయమై సెప్టెంబర్ 23న ఇచ్చిన తన భిన్న తీర్పును ఉపసంహరించుకోవాలని కోరుతూ దాఖలైన దరఖాస్తును పరిశీలించడానికి సుప్రీంకోర్టు బుధవారం అంగీకరించింది. జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మతో కూడిన ద్విసభ్య మూర్తుల ధర్మాసనం అటువంటి నివేదన అవసరమా కాదా అనే అంశంపై భిన్నమైన అభిప్రాయాలను వ్యక్తం చేసింది.



జీవిత బీమా ఏజెంట్ల సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

కోరుట్ల అక్టోబర్ 7 ప్రజాతీర్పు

మెట్‌పల్లి ఎల్ఐసీ ఏజెంట్ల సంఘం (లియాఫీ--1964 యూనియన్) నూతన కార్యవర్గ ఎన్నికలు బుధవారం పట్టణంలోని వెంకట్‌రెడ్డి గార్డెన్‌లో ఏకగ్రీవంగా జరిగాయి.నూతన అధ్యక్షుడిగా నాగభూషణం, కార్యదర్శిగా మర్రి భాస్కర్, కోశాధికారిగా వాసాల వినయ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు సంఘం సభ్యులు, ఎల్ఐసీ ఏజెంట్లు శుభాకాంక్షలు తెలిపారు. సంఘం అభివృద్ధితో పాటు ఎల్ఐసీ ఏజెంట్ల సంక్షేమానికి నూతన కార్యవర్గం కృషి చేయాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో ఆల్ ఇండియా లియాఫీ--1964 సెంట్రల్ సెక్రటరీ ఎస్.బి. శ్రీనివాసచారి, కరీంనగర్ డివిజన్ అధ్యక్షుడు బోయినపల్లి ప్రభాకర్‌రావు, ఆల్ ఇండియా లీగల్ కమిటీ చైర్మన్ గట్టు రాజయ్య, ఆల్ ఇండియా ట్రెజరర్ శ్రీరామ్, జోనల్ రెసిడెన్సీ సెక్రటరీ వెంకట్‌రెడ్డి, డివిజన్ సెక్రటరీ గంధం వెంకటేశ్వర్లు, డివిజన్ ట్రెజరర్ ఉత్కం వెంకట్‌గౌడ్తో పాటు పలువురు ఏజెంట్ మిత్రులు పాల్గొన్నారు.సీనియర్ పాత్రికేయుడికి ఆత్మీయ సన్మానం నూతనంగా ఎన్నికైన జీవిత బీమా ఏజెంట్ల సంఘం కార్యవర్గం ఆధ్వర్యంలో సీనియర్ పాత్రికేయుడు, బీసీ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తుమ్మనపెల్లి రాజేంద్రప్రసాద్ను వెంకట్‌రెడ్డి గార్డెన్‌లో ఆత్మీయంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏజెంట్ మిత్రులు పాల్గొని ఆయనను అభినందించారు.

ప్రమాద బాధితుడికి అండగా డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట అక్టోబర్ 7 ప్రజా తీర్పు ప్రతినిధి



యశోద ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న ముత్తోజిపేట గ్రామానికి చెందిన పొల్లపెల్లి దిలీప్‌ను వరంగల్ బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న ముత్తోజి పేట గ్రామానికి చెందిన దిలీప్‌ను బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి లిడాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పరామర్శించారు. దిలీప్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న ఆయన, మెరుగైన వైద్యం అందించడంతో పాటు అవసరమైన అన్ని చికిత్సలను అందించాలని ఆసుపత్రి వైద్యులను ప్రత్యేకంగా కోరారు. డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి విజ్ఞప్తికి ఆసుపత్రి వైద్యులు వెంటనే స్పందించి, పొల్లపెల్లి దిలీప్‌కు అవసరమైన తదుపరి చికిత్సలను అందిస్తూ మెరుగైన వైద్య సేవలు అందించారు. దిలీప్ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి తిరిగి రావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బిజెపి పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్,రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, కొంకిసా విగ్నేష్ గౌడ్,శివ,కుమారస్వామి, క్రాంతి కుమార్ ,గోస్కుల సందీప్, తాబేటి వంశీ ,తేజ,తరుణ్ సాయి తదిదరులు పాల్గొన్నారు

దళిత సర్పంచ్ కుటుంబంపై వేధింపులు ఆపాలి

- దర్యాప్తు పేరుతో భయభ్రాంతులకు గురిచేశారంటూ ఎమ్మార్పీఎస్ ఆగ్రహం
- కలెక్టర్ జోక్యం చేసుకుని వాస్తవాలు తేల్చాలని నాయకుల డిమాండ్

(రాంపెల్లి చంద్రశేఖర్, ప్రజా తీర్పు తాండూర్ మండలం రిపోర్టర్) అక్టోబర్ 7



దళితులను భయభ్రాంతులకు గురిచేస్తే సహించేది లేదని ఎమ్మార్పీఎస్ నాయకులు హెచ్చరించారు. సోమవారం మాదారం సర్పంచ్ కృష్ణపల్లి లక్ష్మణ్, ఆయన సతీమణి, అంగన్వాడీ టీచర్ కృష్ణపల్లి మీనాను ఎమ్మార్పీఎస్ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దర్యాప్తు పేరుతో సర్పంచ్ భార్యను భయభ్రాంతులకు గురిచేశారనే ఆరోపణలను ఎమ్మార్పీఎస్ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ఐసీడీఎస్ పీడీ రవుఫ్ ఖాన్ అధికారాన్ని దుర్వినియోగం చేసి కొంతమంది వ్యక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే సమాచారం తమకు అందిందని పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ కేంద్రానికి సంబంధించిన ఫిర్యాదుపై ఫిర్యాదుదారుడిని పూర్తిగా విచారించారా, కేంద్రం నిర్వహిస్తున్న భవనం యాజమాన్య హక్కులు, అద్దె వ్యవహారంపై పరిశీలన చేశారా, అంగన్వాడీ కేంద్రంలో నమోదైన లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వాస్తవ పరిస్థితులను నిర్ధారించారా అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాలని కోరారు. అలాగే అంగన్వాడీ టీచర్ విధులకు హాజరు కావడంపై కూడా సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను నిర్ధారించాలని అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన దళిత సర్పంచ్, ఆయన కుటుంబంపై నిరాధార ఆరోపణలు చేస్తే సహించబోమని ఎమ్మార్పీఎస్ నాయకులు స్పష్టం చేశారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ తక్షణమే సమగ్ర విచారణ జరిపించాలని, ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే జిల్లా స్థాయిలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు, మండల ఇన్‌చార్జి జిలకర శంకర్, కాసిపేట కృష్ణ, ఆయిల్ల గణేష్, మాదారం పట్టణ అధ్యక్షుడు సముద్రాల ఆనంద్, తరంగ్ అశోక్, రాము, ఆసంపల్లి శ్రీనివాస్, ఆయిల కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ప్రధాని మోడీ సారధ్యంలో దేశం అభివృద్ధి

మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ

సిద్దిపేట అక్టోబర్ 07 ప్రజా తీర్పు

ప్రధాని మోడీ సారథ్యంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని నిజామాబాద్ మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ అన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ 25 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రధాని ప్రజాసేవకు కృతజ్ఞతగా సేవా జ్యోతి యాత్ర నిర్వహించారు.అంతకు ముందు కొండ భూదేవి గార్డెన్ లో వికసిత్ సంకల్ప సభ నిర్వహించగా యెండల లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ప్రధాని మోడీ ప్రజా జీవితం,ఆయన చేసిన అభివృద్ధి,ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రచారం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.వికసిత్ భారత లక్ష్యంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.దేశ అభివృద్ధి బీజేపి తోనే సాధ్యమన్నారు.ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని సంక్షేమాభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని పేర్కొన్నారు.ప్రజలు మోడీ సాధ్యంలోని బిజెపి వైపు ఉన్నారన్నారు.అవినీతి కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మడం లేదని స్పష్టం చేశారు.రానున్న ఎన్నికల్లో ప్రజల మద్దతుతో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.బిజెపి కార్యకర్తలు నిబద్ధత,క్రమశిక్షణ కలిగిన వారని పేర్కొన్నారు.సిద్ధాంతాల పట్ల,జాతీయవాదం పట్ల కార్యకర్తలకు ఉండే బలమైన నిబద్ధతే పార్టీకి పెద్ద బలం అన్నారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు.బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కప్పర ప్రసాద్,రామచంద్ర రావు,వంగ రామచంద్రారెడ్డి,అంబటి బాలేష్ గౌడ్,విభీషన్ రెడ్డి,వెంకటేశం,రాంరెడ్డి,సుభాష్ రెడ్డి, కొత్తపల్లి వేణుగోపాల్,బాసంగారి వెంకట్,కాసానిగొట్టు సంతోష్,బాల్ రెడ్డి కుమారస్వామి,గుండ్ల జనార్దన్, ఉమారెడ్డి,తిరుమల,పద్మ,భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



సిద్దిపేట దశబ్ది ఉత్సవాల 10 k రన్ విజయవంతం చేయండి

సిద్దిపేట అక్టోబర్ 07 ప్రజా తీర్పు

సిద్దిపేట జిల్లా ఏర్పడి పడేండ్లు పూర్తయినా సందర్భంగా మూడు రోజుల నిర్వహిస్తున్న దశబ్ది ఉత్సవాల్లో భాగంగా సిద్దిపేట స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 9 వ తేదీన సిద్దిపేట లో 10ఎ రన్ నిర్వహిస్తున్నామని సిద్దిపేట స్పోర్ట్స్ అసోసియేషన్ కన్వీనర్ పాల సాయిరాం అన్నారు. ఉదయం 6 గంటలకు సిద్దిపేట డిగ్రీ కాలశాల మైదానం నుండి మెదక్ రోడ్డు, వెంకటేశ్వర ఆలయం, కమాన్ రోడ్డు, నర్సాపూర్ చౌరస్తా, ఓల్డ్ బస్ స్టాండ్, హోసింగ్ బోర్డు కాలనీ కోమటి చెరువు చౌరస్తా నుండి తిరిగి డిగ్రీ కాలశాల మైదానం వరకు ర్యాలీ ఉంటుందన్నారు. ఈ ర్యాలీలో సిద్దిపేట ప్రజలు, యువత, సీనియర్ సిటిజెన్స్, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. మొదటి మూడు స్థానాలు పొందిన వారికి బహుమతులతో పాటు పార్టిసిపెంట్స్ అందరికి డిజిటల్ సర్టిఫికెట్ అందజేస్తామన్నారూ. అలాగే ప్రతి పార్టిసిపెంట్ కు సిద్దిపేట దశబ్ది లోగోతో కూడిన టీ షర్ట్ అందిస్తామన్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు 10 ఎ రన్ ని ప్రారంభిస్తారని ఆయన చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేస్తామన్నారు. సమావేశం లో రన్నర్స్ అసోసియేషన్ సభ్యులు రాజు, ఫుట్ బాల్ అసోసియేషన్ అక్బర్ నవాబ్, పిండి అరవింద్, మైనార్టీ నియోజకవర్గ అధ్యక్షులు లాయిక్, రవీందర్, రెడ్డి యాదగిరి, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు రజనీకాంత్ రెడ్డి, నియోజకవర్గ మైనార్టీ యూత్ అధ్యక్షులు అజిజ్, పెర్క నాగరాజు, శ్రీనివాస్ సందీప్ తదితరులు ఉన్నారు.



హైవే అధికారులు నిద్రపోయారా

- నేషనల్ హైవే మల్లంపల్లి రోడ్లో మహబూబాబాద్ రోడ్ లో

ఇస్టను సారంగా వ్యవహరిస్తున్న కబ్జాదారులు

- పట్టించుకోని హైవే అధికారులు

నర్సంపేట అక్టోబర్ 7 ప్రజా తీర్పు ప్రతినిధి

నర్సంపేట పట్టణం లోని హైవే మల్లంపల్లి రోడ్డు మహబూబాబాద్ రోడ్ వైపు చూడకుండా వెళ్తున్న హైవే అధికారులు నర్సంపేట పట్టణంలోని విలీన గ్రామాలతో సహా ముతోజిపేట నుండి నర్సంపేట పట్టణంలోని మల్లంపల్లి రోడ్డు అంబేద్కర్ సెంటర్ నుండి జయలక్ష్మి సెంటర్ వరకు మరియు మహబూబాద్ రోడ్ లోని పాకాల వాగు వరకు నేషనల్ హైవే రోడ్ నెంబర్(365) అధికారుల ఆధ్వర్యంలో ఉన్నది నర్సంపేట పట్టణంలోని అన్ని రోడ్లను మున్సిపల్ ఆధ్వర్యంలో వెడల్పు చేసిన అధికారులునేషనల్ హైవే పై ఉన్న మల్లంపల్లి రోడ్ ను మహబూబాబాద్ రోడ్ హైవేను మర్చిపోయారు ఇది నేషనల్ హైవే ఆధ్వర్యంలో ఉందా లేదా నర్సంపేట మున్సిపల్ ఆధ్వర్యంలో ఉందా తెలుసుకొని ఇకనైనా మల్లంపల్లి రోడ్. మహబూబాబాద్ రోడ్ హైవేను మర్చిపోకుండ నర్సంపేట నేషనల్ హైవే పై దృష్టి పెట్టి అక్రమ కట్టడాలను కూల్చివేసి యాక్సిడెంట్లు కాకుండా. మరియు మరణాలు సంభవించకుండా జాగ్రత్త వహించాలని కోరుకుంటూ 2.3.4.6.7.18.19.20.22. వార్డుల ప్రజలు ఇండియాస్ యూత్ అసోసియేషన్ మల్లంపల్లి రోడ్డు నర్సంపేట.

విద్యార్థులను అభినందించిన మంత్రి పొన్నం

హుస్నాబాద్ అక్టోబర్ 07
రవీందర్ ప్రజా తీర్పు



చిగురు మామిడి మండలంలోని పీచుపల్లి గ్రామంలో "పల్లె పల్లెకు పొన్నం అన్న - పల్లె పల్లెలో ప్రజా పాలన" కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో ఇంగ్లీష్ ఎలాంటి తప్పులు లేకుండా చదివారు. దీంతో మంత్రి పొన్నం ప్రభాకర్ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని అందుకు గ్రామస్తులు పూర్తి సహకారం అందించాలన్నారు. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోని చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో షర్మిల, పీఏసీఎస్ చైర్మన్ రవీందర్, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, తహసీల్దార్ కనకయ్య, ఎంపీడీవో రామ్మోహన్, మండల విద్యాధికారి జయప్రద,వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు

సైబర్ మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

- పోలీస్ అధికారులు ఎవ్వరూ ఫోన్ లో డిజిటల్ అరెస్ట్ చేయరు.. జిల్లా ఎస్పీ కె. నరసింహా.లి

(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) అక్టోబర్ 7



సైబర్ మోసాల నివారణ, ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సూర్యాపేట జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ప్రతి బుధవారం నిర్వహిస్తున్న పోలీస్ ప్రజా భరోసా, "సైబర్ జాగ్రత్త్ దివాస్" కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సైబర్ మోసాల నివారణ, ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ధ్రువీకరించండి "ఆగండి, ఆలోచించండి, ధృవీకరించిండి నిర్ణయం తీసుకోండి" అనే నినాదంతో రూపొందించిన అవగాహన పోస్టర్ను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ కె. నరసింహ సంబంధిత అధికారులతో కలిసి పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఐఏఎస్ మాట్లాడుతూ, ప్రస్తుత డిజిటల్ యుగంలో సాంకేతిక పరిజ్ఞానంతో పాటు డిజిటల్ అవగాహన, సైబర్ భద్రతపై జ్ఞానం ప్రతి ఒక్కరికీ అవసరమన్నారు. ప్రజలు సైబర్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని, తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, చుట్టుపక్కల వారిని కూడా అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ "సైబర్ వారియర్"గా మారి సైబర్ నేరాల నివారణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనుమానిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్లు, సోషల్ మీడియా సందేశాలు, అనుమానాస్పద లింకులను అనుసరించవద్దని కలెక్టర్ సూచించారు. తెలియని వ్యక్తులు సూచించే పెట్టుబడులు, ఆన్లైన్ టాస్కులు, అధిక లాభాల పథకాలలో భద్రతను నిర్ధారించుకోకుండా డబ్బులు పెట్టుబడి పెట్టవద్దన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించవచ్చనే అత్యాశకు లోనుకావద్దని ప్రజలను హెచ్చరించారు. తెలియని అనుమానస్పద లింకులపై అనుసరించి అపరిచితులకు డబ్బు పంపవద్దు, ఓటిపి పిన్ సి వి వి పాస్వర్డ్లు ఎవరికి చెప్పవద్దు. అనుమానాస్పద యాప్లను డౌన్లోడ్ చేయవద్దు. తక్కువ పెట్టుబడితో భారీ లాభాలు వస్తాయనే ఆఫర్లను నమ్మవద్దు. సోషల్ మీడియాలో వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను పంచుకోవద్దు. పోలీస్, సిబిఐ సి ఐ డి, ఆర్బిఐ వంటి సంస్థల పేరుతో వచ్చే బెదిరింపు కాల్స్ను నమ్మవద్దు. "డిజిటల్ అరెస్ట్" పేరుతో ఎవరైనా డబ్బులు అడిగితే వెంటనే 1930కు సమాచారం ఇవ్వాలి. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కు కాల్ చేయాలి లేదా సైబర్ క్రైమ్ సెల్ లో ఫిర్యాదు చేయాలి అని కలక్టర్ అన్నారు. జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ మాట్లాడుతూ, సూర్యాపేట జిల్లాలో సైబర్ నేరాల నివారణ కోసం నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి బుధవారం నిర్వహించే "పోలీస్ ప్రజాబరోసా", "సైబర్ జాగ్రత్త్ దివాస్" కార్యక్రమాల్లో భాగంగా ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ విభాగం సూచనల మేరకు జిల్లా పోలీస్ శాఖ అప్రమత్తంగా పనిచేస్తోందన్నారు. ప్రజల అత్యాశ, అవగాహన లోపాన్ని సైబర్ నేరగాళ్లు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారని ఎస్పీ తెలిపారు. ఫోన్ కాల్స్, సోషల్ మీడియా ప్లాట్ఫార్మ్లు, వాట్సాప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, టెలిగ్రామ్, మెయిల్ తదితర మార్గాల ద్వారా ప్రజలను సంప్రదించి వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను సేకరించి మోసాలకు పాల్పడుతున్నారని వివరించారు. తక్కువ పెట్టుబడితో తక్కువ సమయంలో భారీ లాభాలు వస్తాయని నమ్మించి సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నారని ఎస్పీ తెలిపారు. ఆన్లైన్ ట్రేడింగ్, పెట్టుబడులు, టాస్క్లు, వర్చువల్ అకౌంట్ల పేరుతో నకిలీ యాప్లు, వెబ్సైట్లలో డబ్బులు జమ చేయించి, అకౌంట్లో భారీ మొత్తాలు ఉన్నట్లుగా చూపించి, వాటిని విత్డ్రా చేసుకునేందుకు మరింత డబ్బు చెల్లించాలని కోరుతూ మోసాలకు పాల్పడుతున్నారని చెప్పారు. సీబీఐ, సీఐడీ, ఐబీ తదితర కేంద్ర దర్యాప్తు సంస్థల పేర్లు ఉపయోగిస్తూ, పోలీస్ అధికారులు లేదా ఇతర అధికారుల ఫొటోలు, నకిలీ గుర్తింపు కార్డులు చూపిస్తూ వీడియో కాల్స్ చేసి "మీపై కేసు నమోదైంది", "మీ ఫోన్లో అక్రమ కార్యకలాపాలు గుర్తించాం", "మీరు డిజిటల్ అరెస్ట్లో ఉన్నారు" అంటూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఎస్పీ తెలిపారు. మాదకద్రవ్యాల రవాణా, మనీలాండరింగ్, మానవ అక్రమ రవాణా తదితర నేరాలతో మీకు సంబంధం ఉందని చెప్పి కేసుల నుంచి తప్పించాలంటే డబ్బులు చెల్లించాలని కోరడం సైబర్ నేరగాళ్ల మోసపూరిత పద్ధతి అని తెలిపారు. "డిజిటల్ అరెస్ట్" అనే విధానం లేదని ప్రజలు స్పష్టంగా గుర్తించాలని ఎస్పీ సూచించారు. ఏ ప్రభుత్వ లేదా పోలీస్ అధికారి ఫోన్ లేదా వీడియో కాల్ ద్వారా బెదిరించి డబ్బులు చెల్లించాలని కోరితే నమ్మవద్దన్నారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైనట్లయితే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్లైన్కు ఫోన్ చేయాలని ఎస్పీ సూచించారు. మోసానికి సంబంధించిన ఫోన్ నంబర్లు, మెసేజ్లు, లింకులు, బ్యాంక్ లావాదేవీ వివరాలు, స్క్రీన్షాట్లు వంటి ఆధారాలను భద్రపరచుకోవాలని తెలిపారు. "గోల్డెన్ అవర్"ను సద్వినియోగం చేసుకుంటే మోసపోయిన నగదును నిలిపివేయడం లేదా రికవరీ చేసే అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. అందువల్ల మోసం జరిగిన విషయం దాచకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐఏఎస్ లు అనూష, రవితేజ , సూర్యాపేట డివిజన్ డీఎస్పీ ప్రసన్న కుమార్, పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, టెక్నికల్ టీమ్ ఎస్ఐ సాయిరామ్, ఆర్ఎస్ఐ సాయిరామ్, సురేష్, చివ్వెంల ఎస్ఐ మహేష్, జిల్లా సైబర్ సెక్యూరిటీ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.



జగిత్యాల కు మూడు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులు మంజూరు

హర్షం వెలిబుచ్చిన న్యాయ వాదులు...

(కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 7.

జగిత్యాల జిల్లా కేంద్రంలో మూడు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయగా జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ ను జగిత్యాల బార్ అసోసియేషన్ సభ్యులు బుధవారం క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ.. జగిత్యాల జిల్లా కేంద్రంలో న్యాయవ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా మూడు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయించడం అభినందనీయమని అన్నారు. న్యాయవాదులు, కక్షిదారులకు మెరుగైన న్యాయ సేవలు అందించేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.అదేవిధంగా అదనపు కోర్టు అవసరాల దృష్ట్యా తాత్కాలిక కోర్టు భవనాన్ని కేటాయించాలని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ను కోరారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఆలాగే సీనియర్ న్యాయవాది కొలుగూరి దామోదర్ రావును ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్గా నియమించినందుకు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్కు బార్ అసోసియేషన్ సభ్యులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్ర నర్సయ్యా,ప్రధాన కార్యదర్శి అందే మారుతి, పీపీ బిట్ల నర్సయ్య, పాక్స్ చైర్మెన్ దామోదర్ రావు,భూసారపు శ్రీనివాస్ గౌడ్,రాచకొండ శ్రీ రాములు, సాయిల్ల మురళి, నరేందర్,జంగిలి మల్లికార్జున్ జాయింట్ సెక్రటరీ బెజ్జరపు ప్రవీణ్, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

రోగులను ఆకట్టుకునే ప్రకటనలపై నిషేధం

వైద్యులు, దవాఖానలు ఇకపై రోగులను ఆకట్టుకోవడానికి సోషల్ మీడియాను ఇష్టానుసారంగా వాడుకోలేరు. నేషనల్ మెడికల్ కమిషన్(ఎన్ఎంసీ) జారీచేసిన కొత్త నిబంధనల ప్రకారం ఇన్స్టాగ్రామ్, ఇన్ఫ్లుయెన్సర్ మార్కెటింగ్, స్పాన్సర్డ్ పోస్టులు, ఏఐ సృష్టించిన ప్రచారాలను కూడా వైద్య ప్రకటనల పరిధిలోకి తీసుకువచ్చాయి. దవాఖానలు/వైద్య సంస్థలు, రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టిషనర్లు పాటించవలసిన నైతిక ప్రకటనలు, ప్రజా సమాచార ప్రసారంపై ఎన్ఎంసీ ఈనెల 6న జారీ చేసిన కొత్త మార్గదర్శకాలు తక్షణమే అమల్లోకి వచ్చాయి.



జానపద సాంస్కృతి జాతర పోస్టర్ ఆవిష్కరించిన నరేందర్ రెడ్డి

(వకుళాభరణశీ భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్ అక్టోబర్ 07)

ఈనెల తొమ్మిదిన కరీంనగర్ ఫిలింభవన్ లో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి జానపద సాంస్కృతి జాతరకు కాంగ్రెస్ పార్టీ నేత ఆల్ఫోర్స్ విద్యాసంస్థ అధినేత వి నరేందర్ రెడ్డిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా సంకల్ప సంస్థ వ్యవస్థాపకులు వలస సుభాష్ బుధవారం నరేందర్ రెడ్డిని కలిసి జాతర పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుభాష్ మాట్లాడుతూ జానపద కళాకారులు, కోలాటం బృందాలు, బతుకమ్మ ఆటలు తెలంగాణ సంస్కృతికి సంబంధించి జానపద కళా ప్రదర్శనలు చేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా అంతరించిపోతున్న జానపద కళలకు జీవం పోయాలని సుభాష్ కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో గవ్వ కమలమ్మ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గవ్వ వంశీధర్ రెడ్డి సంకల్పసంస్థ సభ్యులు సముద్రాల ఓంకార్ ప్రముఖ జానపద కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

నేడు జవహర్నగర్ పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

(వినోద్, ప్రజా తీర్పు, జవహర్నగర్) అక్టోబర్ 07

జవహర్నగర్ ప్రాంతంలో హెచ్ఆర్డీసీఎల్ (ఽ=ణజూ) రోడ్డు విస్తరణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఈ పనుల్లో భాగంగా 11 కేవీ ఫీడర్లను నూతనంగా ఏర్పాటు చేసిన ఎం09 టవర్లు మరియు 11 మీటర్ల విద్యుత్ స్తంభాలకు మార్చే కీలక ప్రక్రియను అధికారులు చేపట్టనున్నారు. ఈ విద్యుత్ లైన్ల బదిలీ పనుల కారణంగా బాలాజీనగర్ 33/11 కేవీ సబ్స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ శాఖ అధికారులు వెల్లడించారు.

ప్రభావితమయ్యే ప్రాంతాలు:

?మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు: లక్ష్మీ నరసింహ, సంతోష్నగర్ ఫీడర్ల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిచిపోతుంది. ? ఇతర ప్రభావిత ప్రాంతాలు: సాయిబాబా, శివాజీనగర్, ఆనంద్నగర్, మహాకాళీనగర్ ఫీడర్లతో పాటు బాలాజీనగర్, చెన్నాపూర్, సాయిబాబా కమాన్ రోడ్డు, వేంకటేశ్వర కాలనీ, శ్రీరామ్నగర్, బ్రిందావన్ కాలనీ, సిటిజన్ కాలనీ తదితర ప్రాంతాలలో విద్యుత్ కోతలు ఉంటాయి. ?పనుల నిమిత్తం విద్యుత్ నిలిపివేస్తున్నందున సదరు కాలనీల ప్రజలు, వినియోగదారులు సహకరించాలని అధికారులు కోరారు.

ఎట్టకేలకు అందిన సాగునీరు

- రైతుల్లో హర్షాతిరేకాలు
- మల్కాపేట రిజర్వాయర్ నీటిని విడుదల చేసిన కాంగ్రెస్ నాయకులు.
- 2,300 ఎకరాలకు సాగునీరు.

(బుగ్గ కృష్ణమూర్తి శర్మ, ఎల్లారెడ్డిపేట, ప్రజా తీర్పు) అక్టోబర్ 7



ఎల్లారెడ్డిపేట మండల పరిధిలోని మల్కాపేట రిజర్వాయర్ నీటిని మండల కాంగ్రెస్ నాయకులు బుధవారం విడుదల చేశారు. రిజర్వాయర్ నుంచి విడుదలైన నీటితో సుమారు 2,300 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనున్నట్లు నాయకులు తెలిపారు. తొమ్మిదో ప్యాకేజీ కాలువ ద్వారా నీరు పలు గ్రామాలకు చేరుకుని రైతులకు సాగునీటి ఇబ్బందులు తొలగనున్నాయని పేర్కొన్నారు. ఈ నీటితో అక్కపల్లి, బుగ్గ రాజేశ్వర్ తండా, అల్మాస్పూర్, కృష్ణ నాయక్ తండా, తిమ్మాపూర్, దేవునిగుట్ట తండా గ్రామాల పరిధిలోని వ్యవసాయ భూములకు ప్రయోజనం చేకూరనుంది. రిజర్వాయర్ నీరు అందుబాటులోకి రావడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూడిది రాజేందర్ మాట్లాడుతూ.. రిజర్వాయర్ నీటిని విడుదల చేయడం ద్వారా వేలాది ఎకరాల భూములకు సాగునీరు అందుతుందని, రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు.కాలువల ద్వారా నీరు సక్రమంగా చివరి ఆయకట్టు వరకు చేరేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దొమ్మాటి నరసయ్య, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మర్రి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఉడుగుల సురేందర్, తిమ్మాపూర్ ప్యాక్స్ డైరెక్టర్ రాణి లక్ష్మణ్, అల్మాస్పూర్ సర్పంచ్ వెంకటరెడ్డి, రాజన్నపేట సర్పంచ్ కల్లూరి బాపురెడ్డి, అక్కపల్లి సర్పంచ్ మాదాసు స్రవంతి బాబు, బాకురుపల్లి సర్పంచ్ భాగ్యరాజ్, తిమ్మాపూర్ ఉపసర్పంచ్ జజ్జరీ దేవేందర్, బాకురుపల్లి ఉపసర్పంచ్ పడగల రవీందర్, ఎస్సీ గౌస్, ఏఎంసీ వైస్ చైర్మన్ గూడాటి రామిరెడ్డి, నంది కిషన్, అన్నమనేని రవి, వంగ శ్రీకాంత్ రెడ్డి, సిరిసిల్ల సురేష్, పబ్బతి చంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య

- రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద

(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 7



ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో అదనపు గదులు, పూర్తి చేయబడిన మరుగుదొడ్లు, స్నానపు గదులను గిరిజన సంక్షేమ అధికారి సురేష్, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, చైర్మన్ పెద్దింటి పద్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేష్ ప్రసాద్, అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో చెన్నూర్ లోని గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 38 లక్షల రూపాయల డి.ఎం.ఎఫ్.టి. నిధులతో ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో అదనపు తరగతి గదుల మిగిలిన నిర్మాణ పనులు, 35 లక్షల రూపాయల సి.ఎస్.ఆర్. నిధులతో అదనపు గదులు, ప్రధాన, సాధారణ మరమ్మత్తులు, మరుగుదొడ్లు, స్నానపు గదుల పనులు చేపట్టి పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 10 వేల మంది ఉపాధ్యాయులను నియమించడం ద్వారా ప్రభుత్వ విద్యా సంస్థలలో నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు 2 జతల ఏకరూప దుస్తులు, మెనూ ప్రకారం పోషక విలువలతో కూడిన ఆహారం, శుద్ధమైన త్రాగునీరు, నోట్ పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి విద్యార్థులకు అన్ని సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకొని, క్రమశిక్షణ, ఏకాగ్రతతో చదివి వార్షిక పరీక్షలలో మంచి మార్కులు సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



ప్రతిభ నర్సింగ్ శ్రీనివాస నర్సింగ్ హోమ్ లను ఆకస్మికంగా సందర్శించిన డిఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్

(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 7

మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ మంగళవారం ప్రతిభ నర్సింగ్ మరియు శ్రీనివాసా నర్సింగ్ హోమ్ లను ఆకస్మికంగా సందర్శించి తగు సూచనలు ఆదేశాలు ఇవ్వడం జరిగినది ప్రతిభ నరసింగములో బాలింత శ్రీమతి రుచిత కు అందించిన వైద్య సేవలను తెలుసుకొనడం జరిగినది అదేవిధంగా శ్రీనివాస నర్సింగ్ హోమ్ లో ఘట్టమ్మకు అందించిన వైద్య సేవల పైన పరిశీలించడం జరిగినది ఈ సందర్భంగా మాట్లాడుతూ బాలింత మృతికి కారణాలు వాటిపైన సమగ్ర నివేదికను తీసుకొనడం జరుగుతుందని అదేవిధంగా వైద్య సేవలు కేసు షీట్లను పరిశీలించడం జరిగినది అన్ని వివరములను సమగ్రంగా పరిశీలించిన తర్వాత జిల్లా కలెక్టర్ కి తెలియజేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం గా నమోదు చేసుకున్న అన్ని ఆసుపత్రులు చట్టానికి అనుగుణంగా ఉండాలని ఆదేశించినారు ముఖ్యంగా ప్రతి ఆసుపత్రిలో రోగులకు వైద్య సదుపాయాలు వైద్యాధికారులు స్పెషలిస్ట్ వైద్యులు వారి వివరములను అందుబాటులో గోడల పై అతికించి ఉంచాలి. అదేవిధంగా చికిత్సలకు తీసుకుంటున్న రేట్స్ డిస్ప్లే చేసి పెట్టాలి ప్రతి ఆసుపత్రిలో రెండు లేదా మూడు ప్రాంతాలలో వైద్య ఖర్చులకు సంబంధించిన రేట్లను డిస్ప్లే చేసి పెట్టాలి అదేవిధంగా స్పెషలిస్ట్ వైద్యులు వారి వివరములు ఆస్పత్రిలో పనిచేస్తున్న వారి సిబ్బంది వివరములు ఉంచాలి. ప్రతి ఫార్మసీ కేంద్రంలో ఫార్మసిస్ట్ ద్వారా మందులను అందజేయాలి ప్రతి ల్యాబ్లో ల్యాబ్ లో చేస్తున్న పరీక్షలు వాటి వివరములు డిస్ప్లే చేసి పెట్టాలి పైడ్ సర్వీసెస్ సిలిండర్లు అందుబాటులో ఉంచాలి ప్రతి ఆసుపత్రిలో ఒకరికి వీటిని ఉపయోగించి పద్ధతులను ట్రైనింగ్ చేసి ఉంచాలి బయో వేస్టేజ్ పోలీసులు కంట్రోల్ బోర్డ్ సర్టిఫికెట్లను అందుబాటులో ఉంచుకోవాలి ఈ వివరములు నీవు ఆయా ఆసుపత్రులలో ఉంచాలని ఆదేశించినారు అదేవిధంగా రోగులతో సమన్వయం చేసుకుంటూ వారికి కౌన్సిలింగ్ ద్వారా వివరములను తెలియజేయాలని గర్భవతులకు తగు సౌకర్యాలు కల్పించాలని ఆదేశించినారు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారంగా ఎలాంటి పొరపాట్లు చేసిన తగు చర్యలు తీసుకొనబడును ఈ పరిశీలనలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అరుణశ్రీ, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, వెంకట సాయి,వైద్యులు ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీనివాస్,డాక్టర్ ప్రతిభ డాక్టర్ రఘు వంశీ, పాల్గొన్నారు.



సైబర్ నేరాలను అరికట్టాలి అంటే అప్రమత్తతే ముఖ్యం

- సైబర్ జాగరుక్త దివాస్ సందర్భంగా ప్రజల కు సూచనలు– వేములవాడ రూరల్ ఎస్ ఐ ప్రశాంత్ రెడ్డి

(నారు కట్ల మధు ప్రజా తీర్పు రాజన్న సిరిసిల్ల) అక్టోబర్ 07

తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (ఏ+జూదీ) ఆధ్వర్యంలో ప్రతి నెల మొదటి బుధవారం నిర్వహించే సైబర్ జాగరుక్త దివాస్ సందర్భంగా వేములవాడ రూరల్ ఎస్ ఐ ప్రశాంత్ రెడ్డి సైబర్ నేరాలపై వట్టెంల గ్రామం లో ప్రజల కు అవగాహన కల్పించారు. సైబర్ నేరాల్లో ప్రధానంగా ఆర్థిక మోసాలు, సోషల్ మీడియా ఆధారిత నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా మహిళలను లక్ష్యంగా చేసుకుంటున్న సైబర్ నేరగాళ్లు సోషల్ మీడియా ద్వారా పరిచయాలు పెంచుకుని, నమ్మకం కలిగించిన అనంతరం వ్యక్తిగత వివరాలు, ఫొటోలు సేకరించి, వాటిని మార్ఫింగ్ చేసి బెదిరింపులకు పాల్పడటం, డబ్బులు డిమాండ్ చేయడం, పరువు ప్రతిష్టలకు భంగం కలిగించేలా చేయడం వంటి తీవ్రమైన నేరాలకు పాల్పడుతున్నారని వీటి పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ సోషల్ మీడియాని జాగ్రత్తగా వాడాలని,ముఖ్యంగా సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారం ఎవరితో కూడా పంచుకోవద్దని సూచించారు.సోషల్ మీడియా ద్వారా నకిలీ అకౌంట్లు, ఫేక్ లింకులు, పార్ట్‌టైమ్ ఉద్యోగాలు, స్కాలర్‌షిప్‌లు, గిఫ్ట్ ఆఫర్లు, లక్కీ డ్రా పేర్లతో మోసాలు జరుగుతున్నాయని తెలిపారు. అత్యాశ, భయం, అత్యవసర పరిస్థితులను ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మోసాలు చేస్తున్నారన్నారు. సైబర్ మోసానికి గురైన వెంటనే భయభ్రాంతులకు గురికాకుండా గంట వ్యవధిలో (గోల్డెన్ హవర్) లో 1930కు కాల్ చేసి లేదా చీఘ్అశీఱుశ్రీ జఎఎవతీ జతీఱఎవ =వజూశీతీఱఅస్త్రూశీతీఱుశ్రీ ద్వారా ఫిర్యాదు చేయడం ద్వారా మోసపోయిన డబ్బు తిరిగి వచ్చే అవకాశాలు ఎక్కువ ఉంటాయన్నారు. ప్రజలకు లోన్ యాప్స్, షేర్ మార్కెట్, ఏపీకే ఫైల్స్, కొరియర్ ,క్రెడిట్ కార్డ్,మ్యాట్రి మోని,లాటరీ గిఫ్ట్,మల్టీ లెవల్ మార్కెటింగ్ ,క్రిప్టో కరెన్సీ, డిజిటల్ అరెస్ట్, లాటరీ ఫ్రాడ్, గిఫ్ట్ ఫ్రాడ్ సోషల్ మీడియా తదితర మోసాలపై అవగాహన కల్పించారు.



బయటపడ్డ కేజీబీవీ సిబ్బంది నిర్లక్ష్యం... అస్వస్థతకు గురైన విద్యార్థినిలు

- లోనికి రావద్దని హుకుం....సమాచారం దాచిన సిబ్బంది.

చిగురుమామిడి అక్టోబర్0 7 రవీందర్ ప్రజా తీర్పు

చిగురుమామిడి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో చోటుచేసుకున్న అస్వస్థత ఘటన తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. పాఠశాలలో చదువుతున్న సుమారు ఎనిమిది మంది బాలికలు మూడు రోజులుగా జ్వరం మరియు ఇతర అనారోగ్య సమస్యల బారిన పడ్డారు. ఇంతమంది విద్యార్థినులు అస్వస్థతకు గురికావడం హాస్టల్ లోని పారిశుద్ధ్యం, తాగునీరు మరియు ఆహార నాణ్యతపై తీవ్ర సందేహాలకు తావిస్తోంది. అయితే, పిల్లలు అస్వస్థతకు గురైన విషయాన్ని విద్యాలయ సిబ్బంది బాధ్యతారహితంగా వ్యవహరించి తల్లిదండ్రులకు సమాచారం అందించకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. విషయం తెలుసుకున్న జర్నలిస్ట్ తో పాటు పేరెంట్స్ ను సైతం లోనికి రావద్దని కేజీబీవీ సిబ్బంది హుకుం జారీ చేశారు. పిల్లలకు తక్షణ వైద్య పరీక్షలు నిర్వహించారా..? ఆసుపత్రికి తరలించారా..? లేదా అనే విషయాలపై అధికారులు ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. బాలికల ఆరోగ్య భద్రతతో చెలగాటమాడుతున్న సిబ్బందిపై సమగ్ర విచారణ జరిపి, కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా విద్యా, వైద్య శాఖ అధికారులు తక్షణమే స్పందించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరుతున్నారు. అలాగే కలెక్టర్ ఈ విషయంపై ప్రత్యేక విచారణ జరిపించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.



కోనాపురం గ్రామంలో వరుస మోటర్ల దొంగతనాలు

రెండు నెలల వ్యవధిలో మూడు చోట్ల మోటార్ల దొంగతనం.

నర్సంపేట అక్టోబర్ 7 ప్రజా తీర్పు ప్రతినిధి

కోనాపురం గ్రామ స్మశాన వాటికలో ఏర్పాటు చేసిన బోర్ మోటార్‌తో పాటు వైర్‌ను కూడా గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారు.చోరీకి గురైన మోటార్, వైర్, పైప్ విలువ సుమారు రూ. 20,000 ఉంటుందని గ్రామ సర్పంచ్ మైదం రాకేష్ తెలిపారు. గ్రామంలో కేవలం స్మశాన వాటికలోనే కాకుండా, గతంలోనూ పలు ఆలయాల వద్ద ఇదే తరహాలో మోటార్లు చోరీకి గురైనట్లు గ్రామస్తులు తెలిపారు. రెండు నెలల క్రితం పెద్దమ్మతల్లి ఆలయంలో సుమారు రూ. 15,000 విలువైన మోటార్‌తో పాటు ఆలయంలోని గంట దొంగతనానికి గురయ్యాయి. బీరన్న ఆలయంలో సైతం నెలరోజుల క్రితం 10,000 విలువగల మోటార్ చోరీకి గురైనట్లు గ్రామస్తులు తెలిపారు.

పల్లె పల్లెకు పొన్నం అన్న.. ప్రజల ముంగిటే ప్రజా పాలన

- ముదిమాణిక్యం, రామంచ, ములకనూరు, పీచుపల్లి, సీతారాంపూర్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటన

చిగురుమామిడి, అక్టోబర్ 07

రవీందర్ ప్రజా తీర్పు



గ్రామీణ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా చేపట్టిన ‘పల్లె పల్లెకు పొన్నం అన్న--పల్లె పల్లెలో ప్రజా పాలన’ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చిగురుమామిడి మండలంలోని ముదిమాణిక్యం, రామంచ, ములకనూరు, పీచుపల్లి, సీతారాంపూర్ గ్రామాల్లో బుధవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడిన మంత్రి.. రేషన్ కార్డులు, పెన్షన్లు, ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ, రైతు భరోసా, రైతు రుణమాఫీ, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు తదితర సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించి, సంబంధిత అధికారులతో అక్కడికక్కడే మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

రూ.5.24 కోట్లతో రామంచ అభివృద్ధి

రామంచ గ్రామంలో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సుమారు రూ.5.24 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు అధికారులు వివరించారు. అంతర్గత సీసీ రోడ్లు, పాఠశాల కాంపౌండ్ వాల్, మరుగుదొడ్లు, అంగన్‌వాడీ భవనం, పంచాయతీ, వీవో భవనాలు తదితర నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు.రామంచ--ములకనూరు రహదారికి రూ.3.60 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి ప్రకటించారు. మూడు చెరువుల మత్తడి నీరు దాటే ప్రాంతాల్లో రోడ్లు ముంపునకు గురికాకుండా కల్వర్టుల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ములకనూరులో రోడ్డు విస్తరణ బాధితులకు అండ

ములకనూరులో రోడ్డు విస్తరణలో ఇళ్లు, స్థలాలు కోల్పోయిన వారికి నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇళ్లు, ప్రభుత్వ స్థలాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. మహిళా సంఘాలకు రూ.40 లక్షల బ్యాంక్ లింకేజీ రుణాల చెక్కులను పంపిణీ చేశారు. ములకనూరు గ్రామంలో రైతు రుణమాఫీ, రైతు భరోసా, మహిళా సంఘాల రుణాలు, రేషన్ కార్డులు తదితర పథకాల ద్వారా పెద్దఎత్తున ప్రయోజనాలు అందుతున్నాయని అధికారులు వివరించారు.

పీచుపల్లి సోలార్ మోడల్ గ్రామంగా..

పీచుపల్లి గ్రామాన్ని సోలార్ విద్యుత్ వినియోగంలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. ప్రతి ఇంటి ముందు సోలార్ కనిపించేలా ప్రజలు ముందుకు రావాలని సూచించారు. సోలార్ వ్యవస్థ ఏర్పాటుకు సబ్సిడీ, బ్యాంకు రుణ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పీచుపల్లి--పర్లపల్లి మధ్య సీడీ వర్క్‌కు రూ.80 లక్షలు కేటాయించామని, గ్రామంలోని సీసీ రోడ్లు, పాఠశాల కిచెన్ షెడ్, వీవో భవనం వంటి అభివృద్ధి పనులు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

సీతారాంపూర్‌లో వీవో భవనానికి శంకుస్థాపన

సీతారాంపూర్‌లో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న వీవో భవనానికి మంత్రి శంకుస్థాపన చేశారు. సీతారాంపూర్--చిగురుమామిడి బీటీ రోడ్డు, వరద కాలువపై బ్రిడ్జి, బస్సుల నిలుపుదల, అంతర్గత రోడ్లు తదితర సమస్యలను గ్రామస్థులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. గ్రామ ప్రజల సహకారంతో పల్లెవెలుగు బస్సులు గ్రామం మీదుగా వెళ్లేలా, ఎక్స్‌రోడ్డు వద్ద బస్సులు నిలిచేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

ముదిమాణిక్యంలో వైద్య శిబిరం

ముదిమాణిక్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని మంత్రి పరిశీలించారు. ప్రజలకు వైద్య సేవలు అందుతున్న తీరును తెలుసుకున్నారు. పశువులకు గర్భకోశ వ్యాధుల నివారణ మందుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలో 16 ఇందిరమ్మ ఇళ్లు, 317 చేయూత పెన్షన్లు, 372 గృహజ్యోతి లబ్ధిదారులు, రైతు భరోసా, రుణమాఫీ, రైతు బీమా, మహిళా సంఘాల రుణాలు తదితర పథకాల ద్వారా ప్రయోజనాలు అందుతున్నట్లు అధికారులు తెలిపారు.

మహిళా సంఘాలకు ప్రాధాన్యం

మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు సున్నా వడ్డీ, బ్యాంక్ లింకేజీ రుణాలు అందించడంతో పాటు రుణ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచే దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మహిళలు ఉపాధి, స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా స్వావలంబన సాధించేలా ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.

రైతులకు ప్రత్యామ్నాయ ఆదాయంపై దృష్టి

వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమ, పశుపోషణ, ఉద్యాన పంటల ద్వారా రైతులు అదనపు ఆదాయం పొందాలని మంత్రి సూచించారు. ముఖ్యంగా ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహిస్తున్నామని, ప్రభుత్వం మొక్కలు, డ్రిప్ సదుపాయం కల్పిస్తోందని తెలిపారు. వర్షపు నీటిని వృథా కాకుండా సంరక్షించుకోవాలని, ప్రతి ఇంటిలో ఇంకుడు గుంత, ప్రతి పొలంలో పంటకుంట, ప్రతి గ్రామంలో ఊరుకుంట నిర్మించుకోవాలని సూచించారు. జలసిరి ద్వారా ఇంకుడు గుంతలకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.

ఆరోగ్యం, విద్యకు పెద్దపీట

గ్రామాల్లో నిర్వహిస్తున్న మెగా హెల్త్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. ప్రతి ఒక్కరూ బీపీ, షుగర్ పరీక్షలు చేయించుకోవాలని, పిల్లలకు సకాలంలో టీకాలు వేయించాలని సూచించారు. 14 ఏళ్ల నిండిన బాలికలకు హెచ్‌పీవీ టీకా ద్వారా గర్భాశయ క్యాన్సర్ నివారణకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. చిగురుమామిడి మండల కేంద్రంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌కు ముఖ్యమంత్రి ఇటీవల శంకుస్థాపన చేశారని, మండలంలోని విద్యార్థులకు ప్రతిరోజూ ఉదయం అల్పాహారం అందిస్తున్నామని మంత్రి తెలిపారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

గ్రామ సమస్యల పరిష్కారమే లక్ష్యం

‘పల్లె పల్లెకు పొన్నం అన్న’ కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకే వెళ్లి సమస్యలను తెలుసుకుంటున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఉచిత విద్యుత్, పెన్షన్లు, రైతు సంక్షేమ పథకాలు అర్హులకు అందుతున్నాయా లేదా అనే అంశాలను ప్రజలను నేరుగా అడిగి తెలుసుకుంటున్నామని చెప్పారు. గ్రామాల్లో తాగునీరు, సాగునీరు, విద్యుత్, రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. యువత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన పాలన, గ్రామాల సమగ్ర అభివృద్ధి, రైతుల సంక్షేమం, మహిళల సాధికారత, యువతకు ఉపాధి, నాణ్యమైన విద్య, వైద్యం, మౌలిక వసతుల కల్పనే ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, ఆర్డీవో షర్మిల, ఆయా గ్రామాల సర్పంచులు, పీఏసీఎస్ చైర్మన్ రవీందర్, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, వడ్డెర కార్పొరేషన్ వైస్ చైర్మన్ బత్తుల వెంకటేష్, తహసీల్దార్, ఎంపీడీవో, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020